మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

27.04.2025
ఆదివారం Sunday
సంపుటి (Volume): 10
సంచిక (Issue) : 09
పేజీలు : 8
Pages : 8
Published from : Karimnagar

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## మ్యాచ్ వర్షార్పణం..
చెరొక పాయింట్ సమర్పయామి!






# విద్వేష రాజకీయాలకు ప్రేమే సమాధానం

## యువత రాజకీయాల్లోకి రావాలి

- అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్
- రాహుల్‌కు సిఎం, తదితరులు ఘన స్వాగతం

**హైదరాబాద్, జనతా న్యూస్:** విద్వేష రాజకీయాలకు ప్రేమే మా సమాధానమని రాహుల్ అన్నారు. హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్‌లో ప్రేమ అనే దుకాణం తెరిచా (నఫ్రత్ కే బజార్ మే.. మొహబత్ కే దుకాన్) అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు వ్యక్తం చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. ' ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయి. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీకి పనైపోయింది. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు' అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు- రాహుల్ గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని, అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు.

మిగతా 2 లో



## పెట్టుబడులను ఆకర్షించేలా కార్యక్రమాలు

02

- అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన
- రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ
- నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సిఎం రేవంత్



## పహల్గాం దాడితో మాకు సంబంధం లేదు

### మేము ఆ ఘాతుకానికి పాల్పడలేదు

తీవ్రనిరసనలతో నాలుక మడతేసిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్




02

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఉగ్రవాద బృందం 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ఊహించని యూటర్న్ తీసుకుంది. పహల్గాం దాడి తామే చేశామని తొలుత ఘనంగా ప్రకటించిన టీఆర్ఎఫ్.. ఇప్పుడు తమకు ఆ దాడితో ఏమాత్రం సంబంధం లేదంటూ తాజాగా ప్లేటు ఫిరాయించింది. హ్యాకర్ల కారణంగా ఈ ప్రకటన విడుదలైందని, దీని వెనుక భారత సైబర్ ఇంటెలిజెన్స్ వర్గాలు ఉండొచ్చని కూడా పేర్కొంది.

## కుప్వారాలో భారీగా ఆయుధాలు స్వాధీనం

- ఉగ్రవాదులకు సహకరిస్తున్న ఇద్దరి అరెస్ట్ 02



కాశ్మీర్‌ను జల్లెడ్ పడుతున్న భద్రతాబలగాలకు భారీగా ఆయుధ డంప్ లభించింది. మరోవైపు కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులతో కలిసి పనిచేస్తున్న ఇద్దర్ని భద్రతా దళాలు శనివారం అరెస్టు చేశాయి. ఖైమోహ్ ప్రాంతంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపాయి. అయితే, వారి పేర్లు, ఇతర వివరాలను భద్రతా సిబ్బంది వెల్లడించలేదు.



02

## సీతారామ ప్రాజెక్టుకు అనుమతి

- తెలంగాణ చరిత్రలో కీలక అభివృద్ధి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

## ఎండలకు తోడు వర్షాలు

- తెలంగాణలో భిన్నమైన వతావరణం



03



## శివాలయం ధ్వంసం చేస్తే స్పందించరా

- మదర్సాలో పిల్లల దాడిపై చర్యలేవీ
- డీజీపీతో చర్చించిన రఘునందన్



## ఓరుగల్లు గులాబీమయం



02

రజతోత్సవ సభకు సిద్ధమైన ఎల్కతుర్తి భారీగా ఏర్పాట్లు చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

## కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

ఎదురు కాల్పుల్లో 28మంది మావోల హతం?

## బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కేసు

- తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు



# కుప్వారాలో భారీగా ఆయుధాలు స్వాధీనం

**ఉగ్రవాదులకు సహకరిస్తున్న ఇద్దరి అరెస్ట్**

**శ్రీనగర్, ఏప్రిల్ 26:** కాశ్మీర్‌ను జల్లెడ్ పడుతున్న భద్రతాబలగాలకు భారీగా ఆయుధ డంప్ లభించింది. మరోవైపు కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులతో కలిసి పనిచేస్తున్న ఇద్దర్ని భద్రతా దళాలు శనివారం అరెస్టు చేశాయి. ఖైమోహ్ ప్రాంతంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపాయి. అయితే, వారి పేర్లు, ఇతర వివరాలను భద్రతా సిబ్బంది వెల్లడించలేదు. పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి తర్వాత ముష్కరులను పట్టుకునేందుకు భద్రతా దళాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఇందులో భాగంగా కశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఉగ్రవాదుల రహస్య స్థావరాన్ని భద్రతాదళాలు గుర్తించి.. ధ్వంసం చేసినట్లు- అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వారి స్థావరాల నుంచి భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు- వెల్లడించారు. ఉగ్రస్థావరాలు ఉన్నాయని నిర్దిష్ట నిఘా వర్గాల సమాచారం మేరకు.. ఉత్తర కశ్మీర్ జిల్లాలోని సెడోరి నాలా అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు సోదాలు నిర్వహించాయని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించాలనే లక్ష్యంతో ముష్కరులు కుట్రపన్నుతున్నారని సమాచారం వచ్చిందని.. ఈ సమయంలో సైన్యం వారి స్థావరాలను ధ్వంసం చేయడం ఉగ్రవేటలో మరో ముందడుగని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో పౌరులు ప్రాణాలు కోల్పోవడంతో భారత ప్రభుత్వం ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపుతోంది. నాటి నుంచి భద్రతా దళాలు వారి ఆచూకీ కోసం రాష్ట్రం అంతటా జల్లెడపడుతున్నారు.

# బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కేసు

**తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 26:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి నకిలీ వీడియోలను విడుదల చేశారని.. వారిపై చర్యలు తీసుకోవాలంటూ మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. దీంతో గతేడాది మే 25న వారిద్దరిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే, తాజాగా ఈ కేసును కొట్టేయాలని కోరుతూ కెటిఆర్, జగదీశ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో న్యాయస్థానం విచారణ చేపట్టగా.. వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించి కెటిఆర్, జగదీశ్ రెడ్డిలు వ్యాఖ్యలు చేయలేదని.. రాజకీయ కక్షసాధింపులో భాగంగా కేసు నమోదు చేశారని..కాబట్టి ఈ కేసును కొట్టివేయాలని పిటిషనర్ల తరఫున న్యాయ వాది వాదనలు వినిపించారు. దీంతో పోలీసులు, తీన్మార్ మల్లన్నకు కోర్టు నోటీ-సులు జారీ చేసిందది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని వారిని ఆదేశించింది. తదుపరి విచారణ జూన్ 13కు హైకోర్టు వాయిదా వేసింది.

# కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

**ఎదురు కాల్పుల్లో 28మంది మావోల హతం?**

**ములుగు, ఏప్రిల్ 26:** తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఐదు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ కీలక నేతలు హిడ్మా, దేవా టార్గెట్‌గా జరుగుతున్న ఈ ఆపరేషన్‌లో మూడు రాష్ట్రాల నుంచి 20 వేల మందికి పైగా బలగాలు పాల్గొన్నాయి. ఈ క్రమంలోనే శనివారం ఉదయం కర్రెగుట్టలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మరణించారని ప్రచారం సాగుతోంది. అయితే, ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. కర్రెగుట్టలో సుమారు వెయ్యి మంది మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. గుట్ట సమీపంలోని ప్రజలు బయటకు రావద్దని ఇప్పటికే ఆంక్షలు విధించారు. ఇక మావోయిస్టుల కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా డ్రోన్ల సాయంతో ఏజెన్సీని భద్రతాబలగాలు జల్లెడ పడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనులు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా, భద్రతా సిబ్బందికి 8 హెలికాప్టర్ల ద్వారా ఆయుధాలు, భోజనాలు, నీటిని సరఫరా చేస్తున్నారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఉసురు పోలీసుస్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట అడవుల్లో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. అడవుల్లో వరుసగా ఐదో రోజు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఎదురుకాల్పుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. పక్కా సమాచారంతో మావోయిస్టుల కోసం భదత్రాబలగాలు విస్తృతంగా ఈ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. గంజపర్తి, నంబి, పూజారికాంకేర్, భీమవరంపాడు, కస్తూరిపాడు ప్రాంతాల్లో వ్యాపించిన కర్రెగుట్ట అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. గల్గామ్ కొండపై జరిగిన ఐఈడీ పేలుడులో ఒక డీఆర్జీ జవాన్ గాయపడ్డాడు. నాలుగు వైమానిక దళ హెలికాప్టర్లతోనూ భద్రతా బలగాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. దీంతో కర్రెగుట్ట అడవుల సమీప గ్రామాల్లో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. రోజంతా కాల్పులు, బాంబు పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

# మావోయిస్టులతో చర్చలు జరపండి

**కర్రెగుట్ట కూంబింగ్ తక్షణం ఆపేయండి**

**కేంద్రానికి సిపిఐ నేత కూనంనేని వినతి**



**హైదరాబాద్, ఏప్రిల్ 26:** శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు పదే పదే ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ ఛత్తీస్ ఘడ్ సరిహద్దులోని కర్రెగుట్టలో భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహించడం సమంజసం కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తక్షణమే కర్రెగుట్ట అడవులలో కూంబింగ్ నిలిపివేసి.. మావోయిస్టులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలకు అంగీకరించాలని డిమాండ్ చేశారు. వేలాది మంది సాయుధ బలగాలు చుట్టు-ముట్టి మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా మారణ హోమం చేయడం సరైన చర్య కాదని ఎమ్మెల్యే కూనంనేని అన్నారు.ఇక, అణచివేత ఒక్కటే మార్గం కాదని వాటిని చర్చల ద్వారా పరిష్కరించాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు మరోసారి చేసిన ప్రతిపాదనను పెడచెవిన పెట్టడం శ్రేయస్కరం కాదని సూచించారు. ఇప్పటికే మావోయిస్టులు పదుల సంఖ్యలో హతమైనట్లు- వార్తలు వస్తున్నాయి.. అలాగే, సాయుధ బలగాలు వడదెబ్బకు గురైనట్లు సమాచారం వస్తుంది.. వీటన్నింటిని పరిగణలోకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని కూనంనేని విజ్ఞప్తి చేశారు.

# పెట్టుబడులను ఆకర్శించేలా కార్యక్రమాలు



**హైదరాబాద్,ఏప్రిల్ 26:** సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం-వైవిద్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి. హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టు-కున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు- రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్షయం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్షల మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు- ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు.తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు- చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టు-బడులు తెచ్చాం.. మహిళలను కోటీ-శ్వరులను చేయడమే మా అజెండాగా పెట్టు-కున్నాం.. మహిళా పారిశ్రామిక వేత్తలను బడా పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఆలోచనతో ముందుకెళ్తున్నాం..ఆర్టీసీలో మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పరిధి పెంచాం.. ఏడాదిలో రూ. 1000 కోట్లు- ఖర్చు చేశాం.. మూసి నదిని పునరుజ్జీవం చేసేందుకు కృషి చేస్తున్నాం.. మూసి పెద్ద ఎట్రాక్షన్ కాబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

# విద్వేష రాజకీయాలకు ప్రేమే సమాధానం

మొదటి పేజీ తరువాయి



ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు. భారత్ సమ్మిట్-2025కు నిన్ననే రావాల్సి ఉండే.. కానీ, కాశ్మీర్ కి వెళ్లాను.. క్షమించండి.. ఈ సమ్మిట్ నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు. ఇక, రాజకీయాల్లో కొత్త జనరేషన్ రావాలి.. ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచ వ్యాప్తంగా మారిపోయాయి.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు అని ఆయన తెలిపారు. ఇక, భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచా.. కన్యాకుమారి నుండి పాదయాత్ర మొదలు పెట్టా.. 10 రోజుల తర్వాత చూస్తే నాతో పాటు నడిచే వారి సంఖ్య పెరిగిపోయింది.. ఈ యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.. సగం దూరం నడిచేటప్పటికి నేను గతంలో లాగా లేను.. ప్రజలతో ఎలా మాట్లాడాలో.. వారి సమస్యలు ఎలా వినాలో నేర్చుకున్నా.. నేను గతంలో ఎప్పుడూ ప్రజలపై ఉన్న ప్రేమను వ్యక్తపరచలేదు అని రాహుల్ గాంధీ వెల్లడించారు. కానీ, ఈ పాదయాత్రలో నేను ప్రజలపై నా ప్రేమను వ్యక్త పరచగలిగాను అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. నేను ఎప్పుడైతే ప్రజలపై నా ప్రేమను వ్యక్తపరిచానో అప్పటినుంచి అందరూ స్పందిస్తున్నారని తెలిపారు. యాత్రలో కొన్నిసార్లు స్టక్ అయ్యాను.. అప్పటి నుంచి నన్ను చాలా మంది ఇష్టపడటం మొదలు పెట్టారు.. ఓ చిన్న అమ్మాయి వచ్చి లవ్ యూ అని చెప్పింది.. ఆ తర్వాత నేను కూడా నా ఇష్టాన్ని ఎక్స్ ప్రెస్ చేస్తూ వచ్చాను అన్నారు. శుక్రవారం ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో 100 దేశాలకు చెందిన 450 మంది ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మిట్ చివరి రోజున ఈ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అంతకు ముందు విమానాశ్రయంలో ఆయనకు సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు స్వాగతం పలికారు.

# పహల్గాం దాడితో మాకు సంబంధం లేదు

**శ్రీనగర్, ఏప్రిల్ 26:** పహల్గాం దాడిని కశ్మీర్ సమాజం ముక్త కంఠంతో ఖండించింది. ఈ నేపథ్యంలో లష్కరే తయ్యిబా అనుబంధంగా కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఉగ్రవాద బృందం 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ఊహించని యూటర్న్ తీసుకుంది. పహల్గాం దాడి తామే చేశామని తొలుత ఘనంగా ప్రకటించిన టీఆర్ఎఫ్.. ఇప్పుడు తమకు ఆ దాడితో ఏమాత్రం సంబంధం లేదంటూ తాజాగా ప్లేటు ఫిరాయించింది. హ్యాకర్ల కారణంగా ఈ ప్రకటన విడుదలైందని, దీని వెనుక భారత సైబర్ ఇంటెలిజెన్స్ వర్గాలు ఉండొచ్చని కూడా పేర్కొంది. పహల్గాం దాడిలో మా పాత్ర అసలేమీ లేదు. దీన్ని మాకు ఆపాదించడం తప్పే కాకుండా తొందర పాటు చర్య అవుతుంది. తొలి ప్రకటనపై మేము అంతర్గత ముదింపు నిర్వహించాము. మా డిజిటల్ వేదికలపై సైబర్ దాడితో ఈ ప్రకటన వెలువడిందని గుర్తించాము. మా అనుమతి లేకుండా విడుదలైన ప్రకటన ఇది. సైబర్ దాడి ఎలా జరిగిందో తెలుసుకునేందుకు పూర్తిస్థాయి విచారణ ప్రారంభించాము. అయితే, ప్రాథమిక ఆధారాలు మాత్రం భారతీయ సైబర్ ఇంటెలిజెన్స్ వర్గాలవైపు చూపిస్తున్నాయని అంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ వాదనను బలపరిచేందుకు ఓ ఆడియో క్లిప్‌ను కూడా రిలీజ్ చేసింది. పహల్గాంలో 26 మంది అమాయక టూరిస్టుల హత్యకు తామే కారణంటూ టీఆర్ఎఫ్ తొలుత గర్వంగా ప్రకటించుకున్న విషయం తెలిసిందే. దీంతో, కశ్మీర్ ప్రజల్లో ఆగ్రహావేశాలు మిన్నంటాయి. పాకిస్థాన్‌పై, పాక్ ప్రేరేపిత ఉగ్రమూకలపై స్థానికుల్లో ఆగ్రహం పెల్లుబికింది. 2023లో భారత ప్రభుత్వం టీఆర్ఎఫ్‌ను ఉపా చట్టం కింద ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. చొరబాట్లను ప్రోత్సహించడం, మిలిటెంట్లను చేర్చుకోవడం, పాక్ నుంచి ఆయుధాలు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నారంటూ టీఆర్ఎఫ్‌ను టెర్రరిస్టు సంస్థగా ప్రకటించింది. మరోవైపు, పహల్గాం దాడి తరువాత ప్రపంచదేశాలు భారత్‌కు మద్దతు ప్రకటించాయి. భద్రతా మండలి కూడా ఈ దాడిని ముక్త కంఠంతో ఖండించింది. నిందితులకు శిక్ష పడాల్సిందేనంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ సింధూ నదీ ఒప్పందం నిలుపుదల చేయడంతో పాక్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. రాబోయే నీటి ఎద్దడిని ఎలా తట్టుకోవాలో తెలీక అక్కడి నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు. నీటిని ఆపడం యుద్ధ చర్యగా పరిగణిస్తామని చెబుతున్నారు.

# సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

**తెలంగాణ చరిత్రలో కీలక అభివృద్ధి**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,ఏప్రిల్ 26:** సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని..సీతమ్మ సాగర్ నిలబడుతుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు. పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. ముంపు నష్టం.. ప్రొ-టె-క్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నామన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్డీఎస్ఏ నివేదికపై బీఆర్ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తున్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు- పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్డీఎస్ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మారం చేశారో అర్థం అవుతోందన్నారు. ఎన్డీఎస్ఏ రిపోర్ట్‌లో విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని..ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్డీఎస్ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు-దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై సమీక్ష చేస్తామన్నారు. బీఆర్ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో ఎన్డీఎస్ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్డీఎస్ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# గులాబీమయమైన ఓరుగల్లు

**వరంగల్,ఏప్రిల్26 :** వరంగల్ నగరం గులబీమ యంగా మారింది. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 14 ఏళ్ల పాటు పోరాటం చేసి.. ఎన్ని అవమానాలు ఎదురైనా.. ఉద్యమమే ఊపిరిగా.. రాష్ట్రాన్ని సాధించుకోవాలన్న కసితో పోరాడి చివరకు తెలంగాణ రాష్ట్ర సమితి అనుకున్నది సాధించింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27వ తేదీన కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. ఈ గులాబీ పార్టీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఇక, 2022లో టీఆర్ఎస్‌ను కేసీఆర్.. భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ప్రస్తుతం ప్రతిపక్ష హోదాలో ఉన్న ఈ కారు పార్టీ ఆవిర్భవించి 27 నాటికి 25ఏళ్లు పూర్తి చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో రజతోత్సవ సభను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ వరంగల్ వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తోంది. బీఆర్ఎస్ రజతోత్సవ సభను వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో ఆదివారం నిర్వహించబోతున్నారు. ఈ రజతోత్సవ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కారు పార్టీ.. తన బలం, బలగాన్ని అధికార పార్టీకి మాత్రమే కాకుండా దేశమంతా మరోసారి చూపించాడానికి సిద్ధమైంది. ఇందు కోసం 1,213 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మరో 154 ఎకరాల్లో ప్రధాన వేదికను సిద్ధం చేశారు. సుమారు 500 మంది ముఖ్య నేతలు కూర్చునేలా భారీ వేదికను తయారు చేశారు. అలాగే, వాహనాల పార్కింగ్ కోసం 1,059 ఎకరాల్లో విశాలమైన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీ కేటాయించింది. అలాగే, సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు- చేశారు. సుమారు 10 లక్షల వాటర్ బాటిల్స్, 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 6 అంబులెన్స్‌లు, 12 వైద్య శిబిరాలు, 1,200 తాత్కాలిక మరుగుదొడ్లను కూడా ఏర్పాటు- చేశారు. ఇక, పార్కింగ్ కోసం 2,000 మంది వాలంటీ-ర్లు నిరంతరం విధులు నిర్వహించనున్నారు. అంతేకాదు.. విద్యుత్ సమస్య రాకుండా 250 జనరేటర్లను ఏర్పాటు చేశారు. ఇక, ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలి రానున్నారని పార్టీ నేతలు తెలియజేస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే.. 3000 ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకుంది. ఈ బస్సులే కాకుండా.. డీసీఎంలు, ట్రాక్టర్లు, కార్లు, వ్యాన్లు ఇలా వేల సంఖ్యలో ప్రైవేట్ ట్రావెల్స్‌లతో జనాలను వరంగల్ సభకు తరలించనున్నారు.అయితే, చాలా రోజులుగా ఫామ్ హౌస్ కే పరిమితమైన గులాబీ దళపతి కేసీఆర్ చేయబోయే ప్రసంగం గురించి రాష్ట్ర ప్రజలు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన, పథకాల అమలు, కాంగ్రెస్ నేతల విమర్శలు ఇలా అన్నింటిపై ఆయన ఎలా రియాక్ట్ అవుతారోనని అందరు ఎదురు చూస్తున్నారు. రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేసేలా, భవిష్యత్తులో పార్టీ అనుసరించాల్సిన ప్రణాళికలను కూడా ఇదే వేదిక నుంచి కేసీఆర్ వివరించే అవకాశం ఉందని సమాచారం.

# నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక

## కెసిఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి

## కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కెటిఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 26 :** వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లు చేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బొ÷-కబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే



గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది.. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టు-కుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు-, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు- చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కిండ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి.. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీ-ర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది.. రాష్ట్ర రాజకీయాల్లో ఈ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.



# బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

- తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**వరంగల్, ఏప్రిల్ 26:** బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజల పక్షంలోనే బీఆర్ఎస్ ఉంటుంది అని హరీష్ రావు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా చేరుకున్న మాజీమంత్రి హరీష్ రావు కి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభా ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. సభకు వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇక, హరీష్ రావు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో అతి పెద్ద సభకు వేదిక నిలిచింది.. ఇప్పటికి సభ ఏర్పాట్లు- పూర్తయ్యాయి.. ఇప్పటికే జనం సభకి తరలి వస్తున్నారు.. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క పథకం ఇవ్వడం లేదని హరీష్ రావు ఆరోపించారు. వాళ్ళు చెప్పిన పథకాలు ఇవ్వక పోయినా.. గతంలో ఉన్న పథకాలు అమలు చేయడం లేదన్నారు. శృతి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఆదాయం తగ్గిపోయింది.. పాలన చేతకాక రేవంత్ మాట తప్పిండు.. రుణామాఫీ చేస్తానని మోసం చేసిండు.. అసెంబ్లీలో తప్పుడు ప్రకటన చేసి.. రైతులను మోసం చేశారు.. రైతుల కోసం పని చేసింది కేవలం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే.. కాంగ్రెస్ మోసం చేసిన తీరుకు ఈ సభకు అన్ని వర్గాల వాళ్ళు వస్తున్నారు.. కాంగ్రెస్ కు పరిపాలన చేతకాక పంటలను ఎండ బె-ల్ల÷టెంది అని హరీష్ రావు మండిపడ్డారు. అయితే, నీళ్లు లేక కాదు పాలన చేతకాక పంటలను ఎండ బెట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నీళ్లు ఉన్న పంటలు ఎండిపోయాయంటే.. ఇది చేత కానీ ప్రభుత్వం.. దద్దమ్మ ప్రభుత్వం అంటూ తీవ్రంగా మండిపడ్డాడు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మోటర్లు అన్ చేయకపోవడంతో రాష్ట్రంలో పంటలు ఎండిపోయాయి.. జనం స్వచ్ఛందంగా వచ్చే ప్రయత్నం చేస్తున్నారు.. ఇక, కేసీఆర్ సభ పైనా ప్రజల కంటే కాంగ్రెస్ నాయకులకే ఇం-టె-స్ట్ పెరిగింది అని సె-టైర్ వేశారు. కేసీఆర్ ఏం మాట్లాడుతారు అని కాంగ్రెస్ నేతలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని హరీష్ రావు తెలిపారు.

# శివాలయం ధ్వంసం చేస్తే స్పందించరా

## మదర్సాలో పిల్లల దాడిపై చర్యలేవీ

## డిజిపిని కలిసి చర్చించిన ఎంపి రఘునందన్



**హైదరాబాద్, ఏప్రిల్ 26 :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో శివాలయం ధ్వంసం చేసినా పోలీసులు సకాలంలో స్పందించలేదని మెదక్ ఎంపీ రఘునందన్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ రెడ్డితో ఘునందన్ రావు భేటీ-అయ్యారు. ఘటన మధ్యాహ్నం జరిగితే రాత్రి దాకా పోలీసులు రాలేదు.. కేవలం హిందువుల మీద 4 ఎఫ్ఐఆర్లు పెట్టారు.. నాలుగు పేర్లు రాసి ఆదర్స్ అని రాసి బీజేపీ, హిందూ కార్యకర్తలను ఇష్టం వచ్చినట్టు- అరెస్ట్ చేస్తున్నారు.. పక్కన ఉన్న మదర్సాలోని పిల్లలను కూడా హిందువులే పోలీసులకు అప్పజెప్పారు.. ఇప్పటికే 19 మంది జైలుకు పోయారు.. ఇంకా అరెస్ట్ చేస్తూనే ఉన్నారు.. సీసీ కెమెరాలు బాగున్నాయి.. కమాండ్ కంట్రోల్ ఉందని పోలీసులు.. రాత్రి దాకా ఎందుకు స్పందించలేదు అని డీజీపీని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. అయితే, అక్కడ మదర్సలోఉన్న పిల్లలు ఈ దేశం పిల్లలు అని మీ ఎస్పీ చెప్పగలరా అని ఎంపీ రఘునందన్ రావు అడిగారు. టోపీ పెట్టుకుంటే మనోడు అని కాపాడుతున్నారు.. అక్కడ మదర్సలో ఉండే 12 ఏండ్లలోపు పిల్లలకు హిందూ సమాజంపై ద్వేషం ఎందుకు.. నేర్పుతున్నారని ప్రశ్నించారు. అక్కడ విగ్రహం పగిలిన తర్వాత మదర్స పిల్లలు లోపలికి పోయి వచ్చిన వీడియోలు ఎందుకు బయటకు రావు అని మండిపడ్డారు. రామాలయం జాగాలో మదర్స ఎట్లా వచ్చింది కలెక్టర్.. ఆ మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళో చెప్పండి అని డిమాండ్ చేశారు. శివనగర్, సదాశివ పేటలో ఉన్నట్టు వంటి మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళు అని గతంలో డీజీపీ ఆఫీసు మీద బురఖాలో వచ్చి దాడి చేసిన ఘటనను మర్చిపోవద్దని గుర్తు చేశారు. అహింసో పరమో ధర్మో అనేది మా నినాదం కానీ మమ్మల్ని ఇబ్బంది పెడితే హింస ఉంటది అని ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు.

# ఎండలకు తోడు వర్షాలు

## తెలంగాణలో భిన్నమైన వతావరణం

**హైదరాబాద్, ఏప్రిల్ 26:** తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో భిన్న వాతావరణ పరిస్థితులు ఉండబోతున్నాయి. అధిక ఎండలతో పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ద్రోణి కారణంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఈ రోజు, రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షంతోపాటు ఉరుములు,మెరుపులు, ఈదురుగాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది వాతావరణ శాఖ. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పలు జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది . పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడు, ఖమ్మం జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో పాటు- పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. మరోవైపు ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలకు ఎల్లో



అలెర్ట్ జారీ చేసింది.ఈ జిల్లాల్లో గంటలకు 40నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇక హైదరాబాద్ , దాని చుట్టు- పక్క న ప్రాంతాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. హైదరాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ జిల్లాలకు కూడా ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటలకు 40నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ వాతావరణ శాఖ సూచించింది. మరోవైపు అధికంగా ఎండలు ఉండే ఛాన్స్ ఉందని తెలిపింది. ముఖ్యంగా సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, జనగాం, వరంగల్ జిల్లాలు మినహా అన్ని జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఆరెంజ్ అలెర్ట్ జారీచేసింది. సాయంత్రం వేళల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలెర్ట్ జారీ చేసిన జిల్లాల్లో 40నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని అంచనా వేసింది.

# దారితప్పి వస్తున్న రాహుల్‌కు స్వాగతం

## 16నెలల కాంగ్రెస్ పాలనలో రాచి రంపాన పెట్టారు

## ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేస్తూ ట్వీట్



**హైదరాబాద్, ఏప్రిల్ 26 :** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సెటైర్లు వేశారు. దారితప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీ గారికి స్వాగతం అని వ్యంగ్యం గా అన్నారు. మోసపూరిత హామీలు.. అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను నిండా ముంచేసి హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీకి సుస్వాగతం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా రాహుల్ గాంధీ కి ఎమ్మెల్సీ కవిత పలు ప్రశ్నలు సంధించారు. 16 నెలల పాలనలో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం రాచిరంపాన పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైడ్రా, మూసీ పేరుతో పేద ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందని.. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందని తెలిపారు. ఎర్ర బుక్కు పట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ దేశమంతా తిరిగే మీరు తెలంగాణలో మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవ హక్కులను మంటకలుపుతూ.. దమనకాండ కొనసాగిస్తూ.. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు.. మీ మౌనం దేనికి సంకేతమని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని పేర్కొన్నారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు చేస్తున్నారని, వేధింపులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు.. అక్రమ కేసులు.. అరెస్టులతో వేధించారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈ హైదరాబాద్ పర్యటనలో హెచ్‌సీయూను సందర్శించి లాఠీ దెబ్బలు తిన్న, వేధింపులకు గురైన విద్యార్థులను పరామర్శించాలని రాహుల్‌గాంధీకి సూచించారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, మీ సోదరి ప్రియాంకా గాంధీని.. మిమ్మల్ని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. బిహార్ లో విద్యార్థుల గోడు వినాలని వారి పక్షాన గళమెత్తిన మీరు.. తెలంగాణలో గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మీరు, సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ-ల పరిస్థితి ఏమిటని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. డిసెంబర్ 9 , 2023 న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని సగానికే పరిమితం చేశారని.. దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతుబంధు పథకానికి తూట్లు- పొడిచి ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని.. అయినా మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీయరెందుకు అని అడిగారు. కళ్యాణ లక్ష్మితో పాటు- తులం బంగారం ఏమైంది? మహిళలకు నెలకు రూ.2500 ఏమయ్యాయి? 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారు.. ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందంటూ ఫైర్ అయ్యారు. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని తెలిపారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు.. వేధింపులు.. బెదిరింపులకు గురిచేశారన్నారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు, అక్రమ కేసులు, అరెస్టులతో ఇబ్బందులకు గురిచేశారన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, ప్రియాంకా గాంధీని, రాహుల్ గాంధీని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు.

# కాశ్మీర ఘటనతో ఆగిన పెళ్లి బాజా

## రాజస్థాన్ యువకుడితో పాక్ అమ్మాయిపెళ్లి



**జయపుర, ఏప్రిల్ 26:** భారత్- పాక్ సంబంధాలు బాగా దెబ్బ తిన్న ఈ నేపథ్యంలో.. ఓ యువకుడి పెళ్లి అర్థాంతంగా ఆగిపోయింది. బరాత్‌తో పాక్‌లోకి ఎంట్రీ ఇద్దామనుకున్న వరుడికి సైన్యం షాక్ ఇచ్చింది. పెళ్లీ లేదు.. గిల్లీ లేదు పొమ్మంటూ వెనక్కు పంపేసింది. ఈ సంఘటన రాజస్తాన్‌లోని బార్మర్‌కు చెందిన సైన్‌తాన్ సింగ్ జీవితంలో చోటు-చేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. రాజస్తాన్‌లోని బార్మర్‌కు చెందిన 25 ఏళ్ల సైన్‌తాన్ సింగ్‌కు పాకిస్తాన్, సింధు ప్రావిన్స్‌లోని అమర్ కోట్ జిల్లాకు చెందిన కేశర్ కన్వర్ అనే యువతితో నాలుగేళ్ల క్రితం పెళ్లి నిశ్చయం అయింది. నిశ్చితార్థం కూడా పూర్తయింది. పాకిస్తాన్ వెళ్లడానికి వీసాలు అ÷-లపై చేసి, క్లియరెన్స్ రావడానికి మూడు సంవత్సరాలు పట్టింది. ఫిబ్రవరి 18వ తేదీన వీసా క్లియరెన్స్ వచ్చింది. దీంతో ఏప్రిల్ 30వ తేదీన పెళ్లి ఫిక్స్ అయింది. గురువారం పెళ్లి బంధుజనం బరాత్‌తో వాఘా బార్డర్ దగ్గరకు చేరుకున్నారు. అయితే, సైనికాధికారులు వారిని పాకిస్తాన్‌లోకి వెళ్లనివ్వలేదు. ఎంత బతిమలాడినా ఒప్పుకోలేదు. వెనక్కు తిప్పి పంపేశారు. దీంతో వరుడు షాక్ తిన్నాడు. నాలుగేళ్ల ఎదురు చూపులకు బ్రేక్ పడటంతో కన్నీళ్లు పెట్టు-కున్నాడు. సైన్‌తాన్ సింగ్ మాట్లాడుతూ.. ' మేము ఈ పెళ్లి కోసం నాలుగేళ్లు ఎదురు చూశాం. అన్ని లీగల్ పద్దతుల్ని ఫాలో అయ్యాము. అయినా ఇప్పుడిలా జరిగింది. అంతా ఒక్క సారిగా కుప్పకూలిపోయింది. తర్వాత ఏం జరుగుతుందో అర్థం కావటం లేదు. ఏం చేయాలో కూడా అర్థం కావటం లేదు' అంటూ బాధపడ్డాడు.



# ఆత్మవిమర్శ చేసుకునే ధైర్యం కేసీఆర్‌కు ఉందా?

రాజకీయాల్లో విమర్శలే కాదు.. ఆత్మవిమర్శలూ అవసరం. ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకు సాగితేనే రాజకీయ పార్టీలకు మనుగడ ఉంటుంది. ఎంతసేపు ఎదుటి పార్టీని తిడుతూ రాజకీయ పబ్బం గడపుకోవడం ద్వారా లక్ష్యం నెనరవేరదు. ముఖ్యంగా ఆదివారం రజతోత్సవ సభ జరుపుకోబోతున్న టిఆర్ఎస్ ఉరఫ్ బిఆర్ఎస్ వరంగల్ వేదిక నుంచి విమర్శలను పక్కన పెట్టి ఆత్మవిమర్శ చేసుకోవాలి. తొమ్మిదిన్నరేళ్ల కాలంలో చేసిన పాపాలకు, వస్తున్న విమర్శలకు ప్రాయశ్చిత్తం చేసుకుంటామని ప్రకటించాలి. తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలు లేకున్నా.. బిఆర్ఎస్ చేసిన తప్పిదాల వల్ల అధికారం మారింది. కాళేశ్వరం వల్ల లక్షకోట్లు గంగపాలయ్యాయి. ధరణితో రైతులను, ప్రజలను ఆగం చేశారు. ఎన్నో భూములను తెగనమ్మారు. మియాపూర్ భూములపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నయీం డైరీని మల్లన్నసాగర్‌లో కలిపేశారు. లిక్కర్ బిజినెస్‌లో కవిత తలదూర్చి తెలంగాణ పరువు తీసారు. ఎదుటి పార్టీ ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా తమ దొడ్లో కలుపుకున్నారు. బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణను చేశారు. ఇవన్నీ కంటికి కనిపిస్తున్న పచ్చి నిజాలు. ఫోన్ ట్యాపింగ్ లాంటి దగుల్బాజీ పనులు ఇంకా ఎన్నో ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం, మనుగడ సమీక్షించుకుని ముందుకు సాగాలి. ప్రజలు ఇచ్చిన అధికారన్ని ఎలా దుర్వినియోగం చేసారో గుర్తించాలి. ఇక అసెంబ్లీకి సైతం రాకుండా చట్టసభలను అవమానిస్తూ ఫాంహౌజుకే పరిమితం కావడం వెనకాల ఉన్న మతలబు ఏమిటో కూడా చెప్పాలి. తెలంగాణ కోసం బలిదానమిచ్చిన 1300 మంది అమరవీరుల కుటుంబాలకు ఏం చేశారో చెప్పాలి. యూనివర్సిటీల్లో కనీసం ఒక్క కొలువునైనా ఎందుకు భర్తీ చేయలేకపోయారో చెప్పాలి. ఒక నిర్దిష్టమైన లక్ష్యం కోసం పుట్టిన ప్రాంతీయ పార్టీగా ప్రజల ఆదరణ పొందిన బిఆర్ఎస్ తన ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నా.. అనేక చీకటి కోణాలు. కుంభకోణాలకు కారణభూత మయ్యింది. నేలవిడిచి సాము చేసిందన్న చందంగా అసలు పాలన గాలికి వదిలి స్వార్థ రాజకీయాల కోసం చేయని తప్పు లేదు. ప్రజాసంఘాలు, కవులు, రచయితలు, కళాకారులు, విద్యావంతులు అంతా కలసి నడిపిస్తేనే టిఆర్ఎస్ నడిచింది. కానీ ఇదంతా తన ఒంటిచేతి చలవని, తానే అసలుసిసలు పోరాటాన్ని చేసానని కెసిఆర్ చెప్పడం మానుకోవాలి. తెలంగాణ యావత్తూ వెంటన నడిస్తేనే కెసిఆర్ పని సులభం అయ్యింది. మలిదశ ఉద్యమానికి అనేకమంది పునాదులు వేశారు. తెలంగాణ జనసభ వంటి సంఘాలు, మారోజు వీరన్న, గాదె ఇన్నయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, కేశవరావు జాదవ్, పాశం యాదగిరి, కొల్లూరి చిరంజీవి, ప్రొ. జయశంకర్, ప్రొ. బియ్యాల జనార్ధన్, బెల్లి లలిత వంటి వ్యక్తులు తెలంగాణ ఆకాంక్షను కాపాడడానికి శక్తిమేరకు కృషి చేశారు. ఉద్యమానికి రాజకీయ ప్రతిపత్తి లభించడం అనేది రెండవసారి కేసీఆర్ రూపంలోనే లభించినా.... ప్రజల్లో రగులుకుంటున్న ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష అన్న ఉద్యమ వేడిని కేసీఆర్ ఉపయోగించుకున్నారు. ఇవన్నీ కూడా కాదనలేని సత్యాలు. ఇవన్నీ విస్మరించి గత పదేళ్ల అధికారంలో ఉన్న కాలంలో కెసిఆర్, ఆయన చంచాలు వీరందరినీ విస్మరించి తామే వీరులం, శూరులం అని ఉద్యమకారులను చులకన చేశారు. 2001లో జలవిహార్ వేదికగా రాజకీయ పార్టీకి అంకురార్పణ చేశాక అది ముందుకు నడిచిందంటే...ప్రజల అందదదండలతోనే అన్నది విస్మరించరాదు. కెసిఆర్ తన స్వార్థ రాజకీయాలకు తెలంగాణను వాడుకున్నారు. కానీ తెలంగాణ ప్రజలు ముఖ్యంగా జయశంకర్ సార్ లాంటి వారు కెసిఆర్‌ను నమ్మి నడిపించారు. మలిదశ ఉద్యమం ఊరూరికి విస్తరించి తెలంగాణ ఆకాంక్ష మరింత పదునెక్కగలిగిందంటే అందుకు..ప్రజల్లో ఉన్న ప్రత్యేక ఆకాంక్ష మాత్రమే. ఆ సమయంలో కెసిఆర్ ఉన్నా మరొకరు ఉన్నా తెలంగాణ ఉద్యమం ముందుకు సాగేది. అయితే ఉద్యమ గమ్యాన్ని ముద్దాడేలా చేసిన ప్రజలను విస్మరించి, స్వార్థచింతనతో పాలన సాగించడం వల్లనే ప్రజలు బిఆర్ఎస్‌ను దూరం పెట్టారు. దీనిపై కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం గులాబీ జెండాను ప్రజలే నిలబెట్టారన్న విషయాన్ని విస్మరించి నేలవిడిచి సాము చేశారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని, జీవితాలు బాగుపడతాయని సబ్బండవర్గాలు ఆశించి భంగపడ్డాయి. ప్రజలంతా ఇంతటి అంకితభావంతో అండగా నిలిస్తే... కేసీఆర్ మాత్రం పక్కా రాజకీయ నేతగా ఆలోచించారు. తను, తన కుటుంబమే తెలంగాణ అని భావించారు. తెలంగాణకు ఒక స్వీయ రాజకీయ శక్తి అవసరం అన్న ఆలోచన నుండి కేసీఆర్ యూటర్న్ తీసుకోవడం తెలంగాణ రాకముందే మొదలైంది. దళితుణ్ణే ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి తప్పాడు. మాట తప్పడం అనేది అధికారంలోకి వచ్చాక నిత్యకృత్యంగా మారింది. తెలంగాణ పేగుబందాన్ని తెంపుకుని అధికారం కోసం జాతీయ రాజకీయాలంటూ కొత్త పోకడలకు పోయారు. ఉట్టికి ఎగలేనమ్మ..ఆకాశానికి ఎగిరిందన్న సామెత ను రుజువు చేశారు. తెలంగాణ అంతా బంగారం అయ్యిందన్న ప్రచారం మొదలు పెట్టారు. ధనిక రాష్టరం అన్నారు. రియల్ రంగంలో అడుగులు వేశారు. పార్టీ పేరును 'భారత రాష్ట్ర సమితి'గా మార్చుకొని దేశ రాజకీయాలవైపు అర్రులు చాచి, దారుణంగా విఫలమయ్యారు. ఇంత రాజకీయ దురాశ ఉంటే ప్రజలు మాత్రం వేరుగా ఎందుకు ఆలోచిస్తారు. అందుకే కర్రుకాల్చి వాతపెట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కకుండా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరింతగా వాతలు పెట్టారు. ఇవన్నీ ఆలోచన చేసుకుని ఇప్పుడు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఏడాదిన్నర కాకుండానే కాంగ్రెస్ మీద అగ్గిమీద గుగ్గిలంలా లేస్తే..ప్రజలు గతాన్ని మరచి పోరు. తప్పిదానలు నెమరు వేసుకునే సమయమిది. అధికారంలోకి వచ్చాక కేసీఆర్ రాచరికపు పోకడలకు బీజం వేశారు. తనను కలవడమంటేనే...రాజును కలిసేంత అన్న తీరుతో వ్యవహరించారు. రాజును కలిసే దోర్లు మూసుకు పోయాయి. సిఎంను కలవాల్సిన పనేముందని యువరాజు ఆక్షేపించారు. ఉద్యమం ద్వారా పోరాడి సాధించుకున్న తెలంగాణ తన జాగీరు అన్నట్లుగా నిరంకుశ పోకడలకు పోయి ఇవాళ నీతుల చెబితే వినడానికి ప్రజలు సిద్దంగా లేరు. రజతోత్స సభలో తప్పులపై చర్చ చేయాలి. ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి.

# పాక్‌లో ఉగ్రదాడులకు భారత్ ప్లాన్

**రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు**

**పాక్‌కు తిరిగి చేరుకుంటున్న పౌరులు**

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 25:** పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ పూర్తి యుద్ధానికి బదులుగా, విస్తృత ఉగ్రవాద దాడిని ప్లాన్ చేస్తోందని ఆరోపించారు. మా సమాచారం ప్రకారం, భారతదేశం పూర్తి యుద్ధానికి బదులుగా పాకిస్తాన్ అంతటా విస్తృత ఉగ్రవాద దాడులను ప్లాన్ చేస్తోంది. ఆ ఉగ్రవాద దాడుల్ని తిప్పికొట్టేందుకు మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాము. అయితే, అలా జరిగితే, అది ప్రతిఫలంగా ఉంటుంది. పాక్ పౌరులు సురక్షితంగా లేకుంటే, వారిపై దాడి జరిగితే, భారత పౌరులు సురక్షితంగా ఉండరు. భారత్ చేసిన దాడి కారణంగా ఒక్క పాకిస్తాన్ పౌరుడు మరణించినా, భారతదేశం భారీ మూల్యం చెల్లించేలా చేస్తాం అని ఆసిఫ్ అన్నారు. పాకిస్తాన్ తన సార్వభౌమాధికారం, భద్రతకు ఏదైనా ముప్పు కలిగితే దృఢమైన ప్రతిస్పందన ఎదుర్కుంటారని భారత్‌కి వార్నింగ్ ఇచ్చింది. భారత్ రాజకీయ ఎజెండానున ముందుకు తీసుకెళ్లడానికి పహల్గామ్ వంటి సంఘటనల్ని వాడుకుంటుందని పాకిస్తాన్ జాతీయ భద్రతా కమిటీ- సమావేశం తర్వాత ఒక ప్రకటనలో పేర్కొంది. సింధు జలాల ఒప్పందం రద్దుని యుద్ధ చర్యగా పాకిస్తాన్ అభివర్ణించింది. పహల్గామ్ ఉగ్ర దాడి జరిగిన తర్వాత పాకిస్తాన్ లోలోపల భయపడుతూనే, భారత ప్రతీకారాన్ని ఎదుర్కోవడానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే ఎల్‌ఓసీ వద్ద పాకిస్తాన్ తన సైన్యాన్ని మోహరించింది. పాక్ ప్రధాని షెహజాబ్ షరీఫ్ నేతృత్వంలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. దీని తర్వాత, భారత్‌పై ప్రతీకార చర్యలకు పాల్పడింది. భారత విమానాలకు పాకిస్తాన్ తన గగనతలాన్ని మూసేయడంతో పాటు- ద్వైపాక్షిక ఒప్పందాలను నిలిపేస్తున్నట్లు, వాణిజ్యాన్ని నిలిపేస్తున్నట్లు ప్రకటించింది. ఇదిలా ఉంటే,భారత్‌లో



పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు గుండా తమ దేశానికి తిరుగు ప్రయాణమయ్యారు. పహల్గాంలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్న తర్వాత సార్క్ వీసా పథకం ద్వారా భారత్‌లో పర్యటిస్తున్న పాక్ వాసుల్ని 48 గంటల్లోగా తిరిగి తమ దేశానికి వెళ్లిపోవాలని కేంద్ర ప్రభుత్వం కోరిన విషయం తెలిసిందే. దీంతో వివిధ కారణాల దృష్ట్యా భారత్‌లో పర్యటిస్తున్న పాక్ జాతీయుల్లో కొందరు గురువారం అటారీ-వాఘా సరిహద్దు గుండా వెనక్కు వెళ్లిపోయారు. తమ బంధువులను కలుసుకునేందుకు 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని, ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని కరాచీకి చెందిన ఓ కుటుంబం తెలిపింది. కేంద్ర ఆదేశాల మేరకు బుధవారం అధికారులు అటారీ- వాఘా సరిహద్దును మూసివేశారు.

# మాజీ ఈఎన్సీ హరిరామ్ నివాసాలపై సోదాలు

**భారీగా ఆస్తులు గుర్తించిన ఏసీబీ**

**మర్కూక్ ఎమ్మార్వో కార్యాలయంలోనూ సోదాలు**



**హైదరాబాద్, ఏప్రిల్ 26:** తెలంగాణ ఇరిగేషన్ శాఖ మాజీ ఈఎన్సీ హరిరాం ఇంటిపై ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. హరిరామ్ ఇంటితో పాటు- 14చోట్ల ఉదయం 6గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. గడిచిన 11 గంటలుగా ఆయా ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. హరిరామ్ భార్య అనిత ఇంట్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. నీటిపారుదల శాఖలో అనిత డిప్యూటీ ఇఇగా ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరించారు హరిరాం. కేందరం ఇచ్చిన నివేదిక రిపోర్ట్ ఆధారంగా ఎసిబి సోదాలు చేపట్టింది. రెండు రోజుల క్రితమే ప్రభుత్వానికి వేదిక ఇచ్చింది. నివేదికలో హరిరాంపై పలు కీలక అంశాలు ప్రస్తావించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి పాల్పడ్డట్లు- ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇరిగేషన్ శాఖ మాజీ ఈఎన్సి హరీరాం భారీగా ఆస్తులు కూడ పెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గజ్వేల్ లో 30 ఎకరాల్లో ఫామ్ హౌస్, హైదరాబాదులో లగ్జరీ ప్లాట్లు- గుర్తించింది ఏసీబీ.. గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. గజ్వేల్ నియోజకవర్గం మార్కూక్ లో 30 నుంచి 100 ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఆధారాలపై మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు నిర్వహించింది.

# కాళేశ్వరం ఎనిమిదో వింతే?

**కెసిఆర్ ఎనిమిదో వింత మాటలు నిజమయ్యాయి: కోమటిరెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 26 :** ప్రపంచంలో ఎనిమిదో వింత ఏదయినా ఉందంటే అది కాళేశ్వరమేనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మూడేళ్లలో ప్రాజెక్టను కట్టి దానిని మూడేళ్లలోనే కూలేట్టు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దని అన్నారు. అందుకే ఇది ఎనిమిదో వింత అవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. శనివారంగాంధీభవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమిషన్ల కోసం వేరే చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏకు ఎస్-ఎల్‌బీసీ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ ఇచ్చిన రిపోర్ట్‌పై కేటీ-ఆర్‌కు అవగాహన లేదని, ఆయన మాట్లాడకపోవడం చాలా మంచిదని అన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తే విఫలం అవుతుందని రిటైర్డ్ ఇంజనీర్ అధికారులే చెప్పారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారన్నారు. 'తెలివున్న వారెవరైనా కాళేశ్వరం చేపడతారా? మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారు. మేడిగడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. వాటిలో నీళ్లు నింపితే ఈపాటికే మొత్తం కొట్టుకుపోయేది. ప్రాజెక్టు నిర్మాణానికి తుమ్మిడిహట్టి సరైన ప్రాంతమని ఇంజినీర్లు చెప్పారు. తుమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని పక్కన పెట్టారని కోమటిరెడ్డి పేర్కొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

**నాగర్ కర్నూలు, ఏప్రిల్ 26:** తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేసిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన వారి కోసం గత 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి కోసం తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, టన్నెల్‌లో నిరంతరం పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఫిబ్రవరి 22న దుర్ఘటన సంభవించిన విషయం తెలిసిందే. శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎస్-ఎల్‌బీసీ సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలను నిలిపివేయాలని సాంకేతిక కమిటీ నిర్ణయానికి వచ్చింది. టన్నెల్ ఇన్లెట్ వైపు నుండి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకు వెళ్లడం సురక్షితం కాదని కమిటీ స్పష్టం చేసింది. ఈ మేరకు, గురువారం జలసౌధలో రెవెన్యూ శాఖ (విపత్తులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధ్యక్షతన సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది.

# మస్కిటో కాయిల్ పొగతో ఊపిరాడక బాలుడు మృతి

**మరో బాలిక నీలోఫర్‌లో చికిత్స**



**హైదరాబాద్, ఏప్రిల్ 26:** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్‌లో విషాద ఘటన జరిగింది. దోమలు ఎక్కువగా ఉండడంతో ఇంట్లో పరుపు మీద దోమల కాయిల్ పెట్టి పడుకున్నారు. అయితే ఆ దోమల కాయిల్ దురదృష్టవశాత్తూ కిందపడడంతో పరుపుకి అంటుకోవడంతో దట్టమైన పొగలు వ్యాపించాయి. ఊపిరాడక రెహమాన్(4) అనే బాలుడు మృతి చెందాడు. మరో బాలిక ఫాతిమా (5) పరిస్థితి విషమంగా ఉంది. బాలికను నీలోఫర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దోమల కాయిల్స్, ఇతర మందులకు కొత్తలో కాస్త ఫలితం ఉంటు-న్న ఆ తర్వాత వీటికి అవి అలవాటు- పడిపోతున్నాయి. దీంతో ఎన్ని దోమల మందులు వాడినా ఫలితం ఉండటం లేదు. దోమల నివారణకు వాడే కాయిల్స్, స్ప్రేలు, లిక్విడ్స్, రెపెల్లెంట్స్ ఏదైనా సరే.. పిల్లలు గదిలో లేనప్పుడే వాడాలి. ఒకవేళ పిల్లలు ఇంట్లో ఉంటే గదిలో పెడితే వారికి అనారోగ్యం తప్పదు. దీని వల్ల దోమలు లోపలికి రాకుండా ఉంటాయి. పరుపు దగ్గర పెట్టడం వల్ల ఎంత ఘోరం జరిగిందో ఈ ఘటన చెప్పకనే చెప్పింది.

# బలూచీస్థాన్‌లో ఆర్మీ కాన్వాయ్‌పై దాడి

**పదిమంది సైనికుల దుర్మరణం**



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26 :** బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ(బిఎల్ఎ) ఉగ్రవాదులు మరోసారి పాకిస్థాన్ ఆర్మీపై దాడికి తెగబడ్డారు. పాకిస్థాన్ ఆర్మీ కాన్వాయ్‌పై బెలూచ్ ఫ్రీడమ్ ఫైటర్స్ చేసిన దాడిలో 10 మంది సైనికులు మృతి చెందినట్లు- సమాచారం. ఈ దాడిలో ఆర్మీ కాన్వాయ్‌లోని ఒక వాహనం పూర్తిగా ధ్వంసమైంది. ఇది బలూచ్ విప్లవకారుల యుద్ధం అని ప్రకటించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోని బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ స్వయంగా విడుదల చేసింది. ఈ వీడియోలో పేలుళ్లు, కాల్పుల శబ్దాలు, ధ్వంసమైన పాక్ ఆర్మీ వాహనాలు కనిపిస్తున్నాయి. ఇది కేవలం ప్రారంభం మాత్రమే బిఎల్ఎ వెల్లడించింది. పాక్ ఆర్మీకి ఇకపై భద్రత ఉండదు అని.. తమ హక్కుల కోసం చివరిదాక పోరాడుతామని బెలూచ్ ఫ్రీడమ్ ఫైటర్స్ ప్రకటించారు. అయితే పాకిస్థాన్ ప్రభుత్వం నుంచి ఈ దాడిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

# హైదరాబాద్ విడిచి వెళ్లండి

**పాక్ పౌరులకు పోలీసుల నోటీసులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 26 :** ఆదివారంలోగా హైదరాబాద్‌ను విడిచి వెళ్లిపోవాలని ... హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కేంద్ర హోం శాఖ ఆదేశాలతో పలు రాష్ట్రాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న పాకిస్థానీయులను గుర్తిస్తున్నారు. హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీ-సులు ఇచ్చారు. వీరు షార్ట్ టర్మ్ వీసాలతో ఉంటు-న్నట్లు- గుర్తించారు. రేపటిలోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో మె-త్తం 213 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు గుర్తించారు.

# అగ్నిప్రమాదంలో 30 గుడిసెలు దగ్ధం

**రంగారెడ్డి, ఏప్రిల్ 26:** హయత్‌నగర్ పరిధిలోని కుంట్లూరులో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. రావి నారాయణ రెడ్డి కాలనీ సమీపంలో పేదలు వేసుకున్న గుడిసెల్లో ఈ ప్రమాదం చోటు- చేసుకుంది. మంటలు వ్యాపించి ఇప్పటికే 30కి పైగా గుడిసెలు దగ్ధమయ్యాయి. కొన్ని గుడిసెల్లో గ్యాస్ సిలిండర్లు పేలడంతో భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. భారీగా మంటలు చూసి స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంధి ఘటనస్థలికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



# నేడే.. పోరు గడ్డపై గులాబీ గర్జన

**బిఆర్ ఎస్ రజతోత్సవ సభకు గులాబీ దళపతి కేసీఆర్**
**గులాబీ మయమైన ఎల్కతుర్తి**
**రాష్ట్రం చూపు గులాబీ సభ వైపు**
**అన్ని రహదారులు ఎల్కతుర్తి వైపు..**
**రాష్ట్రం నలుమూలల నుండి హాజరుకానున్న గులాబీ దండు**
**భారీ జనసమీకరణే లక్ష్యం**

హుజురాబాద్, ఏప్రిల్ 26 జనతా న్యూస్: హుస్నాబాద్ నియోజకవర్గంలోని హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో గులాబీ రజతోత్సవ సభకు సమయం దగ్గర పడింది. సభకు ఇంకా కొద్ది గంటల సమయం మాత్రమే ఉంది. ఆదివారం (ఏప్రిల్ 27) సాయంత్రం 5 గంటలకు సభ ప్రారంభం కానుంది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గులాబీ దళపతి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాజరుకానున్నారు. బి ఆర్ ఎస్ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా సభను నిర్వహిస్తున్నారు. సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అతిపెద్ద వేదికను తీర్చిదిద్దారు. సభ సందర్భంగా గులాబీ జెండాలు, బ్యానర్లు, హోర్డింగ్లు, ఫ్లెక్సీలతో ఎల్కతుర్తితో పాటు ఎల్కతుర్తికి వచ్చే రహదారులన్నీ గులాబీ మాయమయ్యాయి.

**సభ కోసం విస్తృత ఏర్పాట్లు**

గులాబీ రజతోత్సవ సభకు విస్తృత ఏర్పాట్లు చేసారు. గత 20 రోజులుగా ఏర్పాట్లు చేస్తున్నారు. అతిపెద్ద వేదికను ఎల్కతుర్తి మండలం చింతలపల్లి వద్ద ఏర్పాటు చేసారు. సభా వేదిక వెనుకవైపు హెలిపాడ్ ఏర్పాటు చేసారు. కేసీఆర్ సాయంత్రం 5 గంటలకు బహిరంగ సభ వేదికవద్దకు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే ప్రజలు, అభిమానుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. తొక్కిసలాట వంటివి జరగకుండా.. సెక్షన్లు ఏర్పాటు చేసి బారికేడ్లు ఏర్పాటు చేసారు. మహిళల కోసం ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేసారు. సుమారు 500 మంది కూర్చునే విధంగా వేదిక ఏర్పాటు చేసారు. వేదిక పైకి ఎంపిక చేసిన వారిని మాత్రమే పంపించే అవకాశం ఉంది. మండల, జిల్లా స్థాయి నాయకులు , వి ఐ పి ల కోసం ప్రత్యేక లాంజ్ ఏర్పాటు చేసారు. ఎలక్ట్రానిక్ మీడియా లైవ్ ఇచ్చే విధంగా వేదిక ముందు ప్రత్యేక మీడియా వేదిక ఏర్పాటు చేసారు. ఇవే కాకుండా.. ఎండా కాలం అయినా ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, నల్గొండ వంటి సుదూర ప్రాంతాల నుండి ప్రజలు వస్తునందున మంచినీటి, మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు ఏర్పాలు చేసారు. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసారు. సభను విద్యుత్ దీపాలు, ఫ్లడ్ లైట్లతో తీర్చిదిద్దారు. సుమారు నాలుగువేల మందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు. మహిళా వాలంటీర్లను, అలాగే 2 వేల మంది వాలంటీర్లను నియమించారు. వాలంటీర్లు విశ్రాంత పోలీసు అధికారులను కూడా ఇందుకు ఉపయోగించుకుంటున్నారు. సుమారు వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేసారు. 1200 ఎకరాల్లో సభ ఏర్పాట్లు జరిగాయి. సభకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసారు. అలాగే అన్ని మార్గాల్లో ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా ఏర్పాట్లు చేసారు. మహబూబ్ నగర్, హైదరాబాద్, సిద్ధిపేటబీ కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్బీ ఖమ్మం, నల్గొండబీ వరంగల్బీ తదితర ప్రాంతాల నుండి వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పడు చేసారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ రైతులతో మాట్లాడి ఎలాంటి అభ్యంతరం లేకుండా వ్యవసాయ భూములను బహిరంగ సభకు వినియోగించుకునేందుకు కృషి చేసారు.

**భారీగా జన సమీకరణ**


కనీవినీ ఎరుగని రీతిలో గులాబీ శ్రేణుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎల్కతుర్తిలో కేసీఆర్ హాజరయ్యే గులాబీ రజతోత్సవ సభకు జనసమీకరణ జరుగుతున్నాయి. రాష్ట్రం నలుమూలల నుండి గులాబీ అభిమానులు సభకు హాజరుకానున్నారు. జనంతో సభ పోటెత్తనుంది. ఎల్కతుర్తికి అనుకుని ఉన్న హుస్నాబాద్, హుజురాబాద్, హనుమకొండ, వర్ధన్నపేట, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాల నుండి జనం పెద్ద ఎత్తున తరలిరానున్నారు. నల్గొండ జిల్లా నుండి ఎడ్లబండ్లపై కార్యకర్తలు తరలి వస్తున్నారు. అలాగే సిద్ధిపేట నుండి పాద యాత్ర ద్వారా జనం చేరుకుంటున్నారు. సభ కోసం ఆర్టీసీ బస్సులు బుక్ చేసారు. ఆటోలు, డీసీఎంలు, టాటా ఏస్, లారీలు, ప్రయివేట్ బస్సులు, వ్యాన్లు సిద్ధం చేసారు. హుజురాబాద్, హనుమకొండ, హుస్నాబాద్ నియోజకవర్గాల నుండి మోటారు సైకిళ్ళు, కార్లలో కూడా వేలాది మంది రానున్నారు. హనుమకొండ - కరీంనగర్ రహదారి నిర్మాణం జరుగుతున్నందున కొన్ని చోట్ల రోడ్డు ఇరుకుగా ఉంది. ట్రాఫిక్ పరంగా ఇబ్బందులు కలగకుండా ఆయా చోట వాలంటీర్లు నిరంతరం పర్యవేక్షించే విధంగా ఏర్పాటు చేసారు. ఆదివారం ఉదయం నుండే జనం సభాప్రాంగణానికి వచ్చే అవకాశం ఉంది.

**కేసీఆర్ సందేశం పై ఉత్కంఠ**

బి ఆర్ ఎస్ 25 ఏళ్ల ప్రస్థానం సందర్భంగా కేసీఆర్ ఇచ్చే సందేశంపై రాజకీయ వర్గాల్లో, గులాబీ శ్రేణుల్లో, ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. అయన బి ఆర్ ఎస్ ఉద్యమ ప్రస్థానాన్ని, అలాగే అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను , జాతీయ స్థాయిలో పార్టీ అవలంభించే వ్యూహాన్ని వివరించడంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై, కేంద్రంలో బీజేపీ పాలనపై విమర్శలు సంధించనున్నారు. రాష్ట్రంలో, దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులను కేసీఆర్ వివరించనున్నట్లు తెలుస్తోంది. అలాగే గులాబీ శ్రేణులకు, ప్రజలకు అయన మార్గనిర్దేశం చేయనున్నారు. కేసీఆర్ సందేశం కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కేసీఆర్ ప్రసంగంలో ప్రాజెక్టులు, రైతుల ప్రస్తావన ప్రత్యేకంగా ఉండనుంది. ఈ సభను లైవ్ ద్వారా ప్రసారం చేసేందుకు జాతీయ మీడియా కూడా ఆసక్తిని ప్రదర్శిస్తోంది. బి ఆర్ ఎస్ ప్రస్తుతం ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పటికీ.. పెద్ద ఎత్తున లక్షలాది మందితో సభ నిర్వహించడం చూస్తుంటే.. పార్టీ బలంగా ఉంది.. మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయం అనే భరోసాను క్షేత్ర స్థాయిలో ఇవ్వాలనే వ్యూహం ఉన్నట్టుగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# బిఆర్ఎస్ లేకుంటే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకుంటే అభివృద్ధి లేదు..

**వలసలు, కరవు, ఆత్మహత్యల నుండి విముక్తి కల్పించింది బి ఆర్ ఎస్**
**రేవంత్ ప్రజలను దేవుళ్లను మోసం చేసాడు.**
**పోలీసులు తప్పుదోవ పట్టిస్తారు..**
**సభకు రావాలి కేసీఆర్ ప్రసంగం వినాలి**
**లక్షలాది మందితో బహిరంగ సభలు నిర్వహించిన చరిత్ర వరంగల్ జిల్లాది**
**మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**
**ఎల్కతుర్తిలో బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు**



హుజురాబాద్, ఏప్రిల్ 26 జనతా న్యూస్ : బి ఆర్ ఎస్ పార్టీ లేకుంటే.. తెలంగాణ వచ్చేది కాదని, తెలంగాణా రాష్ట్రం లేకుంటే.. అభివృద్ధి సాధ్యం అయ్యేది కాదని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం హుస్నాబాద్ నియోజకవర్గం, హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను అయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు సుహాసిని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆత్మగౌరవ బావుటా ఎగరేసి రాష్ట్రం సాధించి అభివృద్ధి పథంలో నడిపింది కేసీఆర్ అని, సమైక్య రాష్ట్రంలో ప్రజలు వలసలు, కరవు, ఆత్మహత్యలతో సతమతమయ్యారని, కానీ తెలంగాణ ఆవిర్భావం తర్వాత వాటన్నింటిని కేసీఆర్ తన పాలనలో దూరం చేసారని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లోనుండి పుట్టిన పార్టీ బి ఆర్ ఎస్ అని, నిజమైన రైతు రాజ్యం అంటే.. బి ఆర్ ఎస్ పాలన అని, దేశంలోనే మొట్టమొదటి సారి నగదు బదిలీ పథకం అమలు చేసింది కేసీఆర్ అని, దీన్ని చూసే.. పి ఎం కిసాన్ యోజనతో పాటు అనేక పథకాలు ప్రారంభమయ్యాయని అన్నారు. రైతులకు నీటి తీరువా, కరెంట్ బిల్లులు లేకుండా కేసీఆర్ చేసారని, చెరువులు, కాలువలు, ప్రాజెక్టుల కింద ఉచిత సాగునీరు అందించి రైతులకు అద్భుత పాలన కేసీఆర్ అందించారని అయన ప్రశంసించారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి కొత్త ప్రాజెక్టులు కట్టమని ధాన్యం ఉత్పత్తి విషయంలో దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపామని అయన అన్నారు. ఉద్యమ పార్టీగా ఉన్నా.. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా... బి ఆర్ ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షమే.. అని, ప్రతిపక్షంలో ఉన్నా.. కాంగ్రెస్ మెడలు వచ్చి ప్రజల పక్షాన నిలిచిందని హరీష్ రావు స్పష్టం చేసారు. ప్రజల ఆకాంక్షల కోసం బి ఆర్ ఎస్ పనిచేస్తుందని, ఏ కష్టం వచ్చినా ప్రజలు బి ఆర్ ఎస్ వైపు చూస్తారని, కేసీఆర్ మళ్ళీ రావాలని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని అయన అన్నారు.

**కాంగ్రెస్ మాయ మాటలు**

కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, హామీ ఇచ్చిన పథకాలు అమలు చేయకపోగా.. ఉన్న పథకాలు కూడా ఇవ్వలేని దుస్థితి ఉందని హరీష్ రావు మండిపడ్డారు. ఫీజు రీ ఇంబర్స్ మెంట్ ప్రభుత్వం చెల్లించక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి వంటి పథకాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వంలో మంత్రులు మనిషికొక మాట మాట్లాడుతున్నారని, బి ఆర్ ఎస్ హయాంలో ఆదాయం పెంచితే... సి ఎం రేవంత్ రెడ్డి పాలనలో ఏటా 13 శాతం ఆదాయం తగ్గుతోందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి అని చేతల్లో ఫెయిల్ అని, నిండు అసెంబ్లీలో రైతు బంధు ఇస్తానని రేవంత్ మోసం చేసారని, అలాగే.. దేవుళ్ళ సాక్షిగా హామీలు అమలు చేస్తాను అని చెప్పి అమలు చేయకుండా దేవుళ్లను కూడా మోసం చేసారని అయన ఎద్దేవా చేసారు. కృష్ణా జలాల్లో నీటి వాటా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉపయోగించుకోలేక రైతులకు నష్టం చేసిందని హరీష్ రావు విమర్శించారు. తమ హయాంలో 30 శాతం నీటిని ఉపయోగించుకున్నామని, ప్రస్తుతం నీటిని ఎలా వాడుకోవాలో తెలియక రైతుల పంటలు ఎండబెట్టింది కాంగ్రెస్ ప్రభత్వం అని, నెట్టెంపాడు.. కల్వకుర్తి ప్రాజెక్టుల కింద రైతుల పంటలు ఎండిపోయేందుకు కాంగ్రెస్ కారణమైందన్నారు. రైతులకు రుణమాఫీ కాలేదని, సాగునీరు రాలేదని, దేవాదుల మోటార్లు పనిచేయక లక్షలాది ఎకరాల్లో పంట ఎండిపోయి రైతులు నష్టపోయారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రాజెక్టులకు నిర్వహణ నిధులు ఇవ్వక పంటలు ఎండబెట్టారని, కాంగ్రెస్ నేతలకు పాలనపై అవగాహన లేదని అయన విస్మయం వ్యక్తం చేసారు. ఖమ్మం నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో చెరువులు నింపక, రిజర్వాయర్లు నింపక పంటలు ఎండిపోయే స్థితి తీసుకువచ్చారని మండిపడ్డారు.

**రజతోత్సవ సభ విజయవంతం చేయండి**

బి ఆర్ ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, బి ఆర్ ఎస్ నేత బాలమల్లు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నేతలు సభ వద్ద అద్భుత ఏర్పాట్లు చేసారని మాజీ మంత్రి హరీష్ రావు అభినందించారు. వరంగల్ ప్రజలు విజ్ఞులు అని, నాడు ఆచార్య జయశంకర్ బి ఆర్ ఎస్ కు, కేసీఆర్ కు వెన్ను దన్నుగా నిలబడి మద్దతు ఇచ్చారని గుర్తు చేసారు. గతంలో వరంగల్లో మహా గర్జన సభను 25 లక్షల మంది తో నిర్వహించిన ఘనత బి ఆర్ ఎస్ దని, పెద్ద పెద్ద సభలు జరిపిన చరిత్ర తమదని, వరంగల్ జిల్లా భారీ సభలకు వేదిక అని అయన అన్నారు. ఇప్పుడు కూడా కేసీఆర్ వరంగల్ లోనే నిర్వహించాలని నిర్ణయించారని, రాష్ట్ర ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చేందుకు సిద్ధమయ్యారని అయన అన్నారు. కొందరు పాదయాత్రల ద్వారా, మరికొందరు ఎడ్ల బండ్ల ద్వారా, ఇంకొందరు సైకిళ్ళు ద్వారా సభకు ఉత్సాహంగా వస్తున్నారని తెలిపారు. సొంత వాహనాలతో లక్షలాది మంది వస్తున్నారని, కేసీఆర్ ను చూడాలి.. అయన ఏం మాట్లాడతారో వినాలి అనే ఉత్సాహం ఉందని అన్నారు. ఇది గులాబీ పండగ అని అయన అభివర్ణించారు. తమకు బండ్లు సరిపోవడం లేదని గ్రామస్తులు అంటున్నారని, తమకు ఒకటే బస్సు పెట్టారు.. సరిపోవడం లేదని చెప్తున్నారని, దీన్ని బట్టి చుస్తే.. వారి ఉత్సాహం అర్థం చేసుకోవచ్చని అన్నారు. అంచనాలకు మించి జనం వస్తున్నారని, పార్టీ తరపున కాకుండా స్వచ్ఛంద జనమే ఎక్కువ అని అయన తెలిపారు. కేసీఆర్ సభ నేపథ్యంలో కాంగ్రెస్ లో కూడా టెన్షన్ నెలకొందని, మళ్ళీ వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమేనని, ప్రజల ఆకాంక్షలు నిజం చేస్తామని అన్నారు. తెలంగాణ వాదులు, ఉద్యమ ప్రజలు రైతులు రేపటి సభకు స్వచ్ఛందంగా తరలి వచ్చి విజయవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు.

**ట్రాఫిక్ జామ్ కుట్రలు ఛేదించాలి.. సభకు రావాలి... కేసీఆర్ ప్రసంగం వినాలి**

కేసీఆర్ సభకు ప్రజలు స్వచ్ఛందంగా రాకుండా కావాలని పోలీసులు ట్రాఫిక్ జామ్, సభ నిండిపోయిందని, వాహనాలు వెళ్లడం లేదంటూ ప్రచారం చేసి కుట్రలు చేస్తారని వీటిని పట్టించుకోవద్దని హరీష్ రావు అన్నారు. కార్యకర్తలు స్వీయ క్రమశిక్షణ పాటించాలని, వాహనాలు ఓవర్ టేక్ చేసి ప్రయత్నం, వాహనాలు అడ్డం పెట్టె ప్రయత్నాలు చేయొద్దని, కార్యకర్తలే ట్రాఫిక్ పోలీసులుగా డ్యూటీ చేయాలని అన్నారు. ప్రజలు వ్యాపారులు తరలిరావాలని, ఆశీర్వదించాలని, ఈ రజతోత్సవ సభ ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచే సభ, ప్రజల కోసం జరిపే సభ అని అన్నారు. ప్రపంచం తలకిందునా సభకు రావాల్సిందే.. కేసీఆర్ ప్రసంగం వినాల్సిందే.. మళ్ళీ కేసీఆర్ సి ఎం కావాలి అని ప్రతిజ్ఞ చేసి వెళ్లాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి సభ నేపథ్యంలో గులాబి మయమైన హుజురాబాద్

**హుజురాబాద్‌లో కదం తొక్కుతున్న గులాబీ సైన్యాలు .. ఎలుకతుర్తికి "పాడి" సైన్యాలు**
**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో సభకు వెళ్లనున్న వేలాదిమంది**




హుజురాబాద్ ఏప్రిల్ 26 జనతా న్యూస్: హుజురాబాద్ నియోజకవర్గం గులాబీ మయమైంది. పట్టణాన్ని మొత్తం గులాబీ హోల్డింగ్లతో నింపేశారు. ఎక్కడ చూసినా గులాబీ జెండాలు ఫ్లెక్సీలు కనిపిస్తున్నాయి. నేడు (ఏప్రిల్ 27) హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి మండల కేంద్రంలో జరిగే.. గులాబీ దళపతి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హాజరయ్యే టిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్లేందుకు గులాబీ దండు ప్రజలు సన్నద్ధమవుతున్నారు. సుమారు 50 వేల మందిని కెసిఆర్ సభకు తరలించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. ఇప్పటికే హుజురాబాద్ జమ్మికుంట కమలాపూర్ ఇల్లంతకుంట వీణవంక మండలాల నుండి ఎంతమంది రావాలని లక్ష్యాలను నిర్దేశించారు. అలాగే హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల నుండి కూడా పెద్ద ఎత్తున ప్రజలు తరలి వెళ్ళనున్నారు. హుజురాబాద్ పట్టణం కరీంనగర్ వరంగల్ రహదారిపై ఉండడంతో ప్రజలను ఆకట్టుకునే విధంగా ఆయన వాళ్ళ రైటింగ్ చేయించారు. అలాగే ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీలు, హోర్డింగులు ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. ఎలుకతుర్తి హుజురాబాద్ కు అతి సమీపంలోనే ఉన్నందున పెద్ద ఎత్తున జన సమీకరణ కు చేస్తున్నట్టుగా తెలుస్తోంది. ఎలుకతుర్తి సభలో.. కౌశిక్ సైన్యాలు హడావిడి చేయనున్నాయి. తన రాజకీయ బల ప్రదర్శనకు కౌశిక్ ఈ సభను వేదికగా ఉపయోగించుకుంటున్నట్టు తెలుస్తోంది. కౌశిక్ రెడ్డి అనతి కాలంలోనే రాష్ట్రంలోనే పేరు ఉన్న నేతగా ఎదిగారు. సంచలనాలకు కేంద్రంగా నిలిచారు. కేటీఆర్ హరీష్ రావు కవితల తర్వాత సోషల్ మీడియాలో, యూత్ లో క్రేజీ ఉన్న నాయకుడిగా ఎదిగారు. సోషల్ మీడియాలో అతనికి విపరీతమైన క్రేజీ ఉంది. హుజురాబాద్ లో తిరుగులేని నాయకునిగా ఆయన చలమణి అవుతున్నారు. కాగా పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి మరోసారి అధినేత కెసిఆర్ దృష్టిలో పడేందుకు, తద్వారా జనంలో బలం పెంచుకునేందుకు ఆయన ప్రయత్నాలు చేస్తున్నారు.

# ఎల్కతుర్తి సభకు తరలిరండి

తిమ్మాపూర్, జనతా న్యూస్ హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి వద్ద ఆదివారం నిర్వహించనున్న సభకు మండలం నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్ వేర్వేరు ప్రకటనల్లో కోరారు. ప్రతీ గ్రామానికి బస్సులను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. భోజనం, నీటి వసతి ఉంటుందని చెప్పారు. ఎండలు ఉన్న నేపథ్యంలో జాగ్రత్తలు పాటిస్తున్నమన్నారు. ప్రతీ గ్రామం నుండి పదుల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చేందుకు ఉత్సాహంగా ఉన్నారన్నారు. పోలాల కోతలను సైతం వాయిదా వేసుకుంటున్నారని చెప్పారు. కార్యకర్తలను ఇంటి నుండి తీసుకెళ్ళి తిరిగి ఇంటికి భద్రంగా తీసుకొచ్చే బాధ్యతను గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు చూసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే రసమ-యిబాలకిషన్ ఇప్పటికే అన్ని గ్రామాల నాయకులకు దిశా నిర్దేశనం చేశారని, తాము కూడా సమయానికి సభకు చేరుకునేలా ప్లానింగ్ చేస్తున్నామన్నారు. ప్రతీ గ్రామంలో పొద్దున నుండే ఫాలోఅప్ చేసి సభకు పెద్ద సంఖ్యలో శ్రేణులను తరలిస్తామన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారుల పరిశీలన

**ఎంపీడీవో కే.ప్రవీణ్.**

జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్రంలో శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే ప్రవీణ్ స్థానిక పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం వచ్చిన దరఖాస్తులను, దరఖాస్తుదారుల ఇంటింటికి వెళ్లి లబ్ధిదారుల జాబితాను రూపొందించినట్లు ఎంపీడీవో పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.



# రైతుల సంక్షేమం కోసమే 'భూభారతి'

**చట్టంతో సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం**

**విచారణ, సర్వే జరిపిన తర్వాతే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు**

**గ్రామాల వారీగా రికార్డుల నిర్వహణ**

**అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, జనతా న్యూస్: రైతుల భూ సమస్యలు పరిష్కరించి.. వారి సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ రైతువేదిక, కొత్తపల్లిలోని రైతువేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ధరణి చట్టంలో సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించలేదని.. భూభారతి చట్టంలో మాత్రం పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ధరణి చట్టంలో మాదిరి కాకుండా నూతన చట్టంలో క్షేత్రస్థాయిలో సర్వే చేసి విచారణ జరిపిన తర్వాతే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు చేయనున్నట్లు వివరించారు. ధరణి లో ఉన్న 33 మాడ్యూల్స్ కారణంగా రైతులు తమ భూ సమస్య దేని పరిధిలోకి వస్తుందో తెలియక కోర్టులు, కలెక్టరేట్ చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు. నూతన చట్టంలో మాత్రం రెండంచెల అప్పీలు వ్యవస్థ తీసుకొచ్చారని అన్నారు. భూమి సవరణల కోసం దరఖాస్తు చేసుకుంటే 60 రోజుల్లోగా సమస్య పరిష్కారం అయ్యేలా చట్టం రూపొందించినట్లు వివరించారు. రైతులు తమ భూ సమస్యలకు తహసీల్దార్ వద్ద న్యాయం జరగలేదనుకుంటే.. ఆర్డీవో వద్దకు.. అక్కడ సంతృప్తి చెందకుంటే.. కలెక్టర్.. భూమి ట్రిబ్యునల్ వద్దకు వెళ్లి అప్పీలు చేసుకోవచ్చని పేర్కొన్నారు. నూతన చట్టంలో అబాదీ, వ్యవసాయేతర భూములు, నివాస స్థలాలకు హక్కులు కల్పించనున్నట్లు వివరించారు.

ఆధార్ మాదిరి భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి భూకమతానికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ఏటా భూ మార్పుల రిజిస్టర్, చెరువులు కుంటలు తదితర నీటి వనరుల రిజిస్టర్, ప్రభుత్వ భూముల రిజిస్టర్, పహానీ వంటి రికార్డులను మెయింటైన్ చేస్తారని తెలిపారు. గతంలో భూమి దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు మాత్రమే ఉండేదని..

భూభారతి ప్రవేశపెట్టే ముందు తహసీల్దార్, ఆర్డీవోలకు డెలిగేసిన్ ఆఫ్ పవర్స్ ఇవ్వడం ద్వారా గతంలో కలెక్టర్ లాగిన్ లో 11వేల దరఖాస్తులు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య రెండు వేలకు తగ్గిందన్నారు.

ౖతులెవరూ ఆందోళన చెందవద్దని.. అందరి దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

**భూభారతి చట్టం.. రైతుల చుట్టం**

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం రైతులకు చుట్టంలా వ్యవహరిస్తుందని కూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ధరణి కారణంగా చెప్పులు అరిగేలా తిరిగినా.. రైతుల భూ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ధరణితో గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు వందల ఎకరాలు తమ పేరిట చేసుకున్నారని విమర్శించారు. ధరణి పోర్టల్ లో నాకు కూడా 20 గుంటలు తక్కువ ఉన్నట్లు నమోదు కావడంతో ఇబ్బంది పడినట్లు తెలిపారు.

రైతుల సమస్యను అధిగమించేందుకే భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టంతో తహసీల్దార్, ఆర్డీవో వద్దనే సుమారు 80 శాతం భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రైతును రాజును చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని.. ఈ చట్టంపై అవగాహన పెంచుకొని తోటి వారికి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు రాజు, రాజేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భవిత సెంటర్లకు గ్రాండ్ లుక్ వచ్చేలా తీర్చిదిద్దండి..

**క్రియేటివిటీని ప్రదర్శించండి.. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు**

**ఏ ఇబ్బందులు రావద్దు..అత్యుత్తమంగా మార్చండి...**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ లోని భవిత సెంటర్ సందర్శన**



కరీంనగర్, జనతా న్యూస్: ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లు వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేలా క్రియేటివిటీని ప్రదర్శించి ఆధునీకరించా లని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్లోని ముక్రాంపురంలో ఉన్న భవిత సెంటర్ ను శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సందర్శించారు. జిల్లాలో 16 భవిత సెంటర్ లను ఆధునీకరిస్తున్న నేపథ్యంలో అధికారులకు దేశానిర్దేశం చేశారు. భవిత సెంటర్ లను ఏ విధంగా తీర్చిదిద్దాలి.. ఏ ఏ పనులు చేపట్టాలి.. పిల్లలకు ఆకట్టుకునేలా ఆధునీకరించే పనులు చేపట్టాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముక్రంపుర లోని భవిత సెంటర్ ను మొదట ఒక మోడల్ గా గ్రాండ్ లుక్ ఉండేలా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు భవిత సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ పిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా భవిత సెంటర్లు దోహదపడాలని, ఆ విధంగా వాటిని తయారు చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. భవిత సెంటర్లలో వాల్ పెయింటింగ్స్, ప్లే వే మెటీరియల్ ఏర్పాటు చేయడంతో పాటు చదువుకోవడానికి, ఆటలాడుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. వారికి చదువుపై మంచి ఆసక్తి కలిగించేలా భవిత సెంటర్లను తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో మానసిక ధైర్యం పెంపొందించేందుకు అన్ని విధాలా వారికి అధికారులు తోడు నీడగా ఉ ండాలని పేర్కొన్నారు. వారిని అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని, అందుకు భవిత సెంటర్ల సిబ్బంది నిరంతరం పాటుపడాలని సొంత బిడ్డల్లాగా వారిని చూసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించా రు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు, సిబ్బందిపై ఉందన్నారు. జిల్లాలోని 16 భవిత సెంటర్లను ఆధునీకరించే పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆయా సెంటర్ల అభివృద్ధి కోసం తాము నిరంతరం ముందుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిసి డివో కృపారాణి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో... ఆ ప్రైవేట్ పాఠశాలల్లో..

**రసీదులు ఇవ్వకుండా ఫీజుల వసూళ్ళు**

**శ్రీ కాకతీయ, శ్రీ చైతన్య పాఠశాలలపై ఏఐఎస్ఎఫ్ ఫిర్యాదు**



హుజురాబాద్ ఏప్రిల్ 26 జనతా న్యూస్: హుజూరాబాద్ పట్టణంలో ఉన్న శ్రీ కాకతీయ పాఠశాలలో శ్రీ చైతన్య పాఠశాల పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్న యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)ఆధ్వర్యంలో హుజురాబాద్ మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ కు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేసబోయిన రాము యాదవ్ మాట్లాడుతూ పట్టణంలో శ్రీ కాకతీయ పాఠశాలలో.. శ్రీ చైతన్య పేరుతో ఈ విద్యా సంవత్సరం ముగియక ముందే 2025-26 విద్య సంవత్సరం అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని, పి ఆర్ ఓ లను పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో తిరుగుతూ పాఠశాలలో చేరకముందే ఫీజు వసూలు చేస్తు రసీదు ఇవ్వకుండా తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు. దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కొన్ని ప్రైవేటు పాఠశాలలు పెద్ద హోర్డింగులు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఇవన్నీ జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాపెల్లి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడిని అరికట్టాలి

**సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్.**

జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్న భోజన కార్మికుల మండల కార్యవర్గ సమావేశం సిపిఐ పార్టీ బెజ్జంకి మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మిడ్ డే మిల్స్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మీసం లక్ష్మణ్ హాజరైనారు. ఈ సమావేశంలో రూపేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాల చట్టాలను అమలు చేయాలని, శ్రమ దోపిడీకి కార్మికులు గురికాకుండా, శ్రమకు తగ్గ వేతనాలు చెల్లించాలని, ఎన్నికల హామీలో కార్మికులకు 10వేల వేతనం ఇస్తానన్న హామీ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మిడ్ డే మిల్స్ బెజ్జంకి మండల అధ్యక్షులుగా కొంపెల్లి తిరుపతి, ఉపాధ్యక్షులుగా సంఘ విజయ, ప్రధాన కార్యదర్శిగా నిమిషానికి సౌజన్య తదితరులను ఎన్నుకోవడం జరిగింది.




# కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ రాష్ట్రంలోనే మాడల్ గా నిలవాలి..

**క్రీడాకారులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దండి..**

**అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి..**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్లో స్పోర్ట్స్ స్కూల్లో అభివృద్ధి పనుల పరిశీలన**



కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్ లోని రీజినల్ స్పోర్ట్స్ స్కూలు రాష్ట్రంలోనే మాడల్ గా ఉండేలా అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కరీంనగర్ లోని ఉజ్వల పార్కు సమీపంలో ఉన్న రీజినల్ స్పోర్ట్స్ స్కూల్లో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ స్కూల్ అధికారులకు అభివృద్ధి పనులపై సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో చేపట్టిన అభివృద్ధి పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. స్పోర్ట్స్ స్కూల్ లో చేపట్టిన వివిధ పనులను పరిశీలించారు. స్పోర్ట్స్ స్కూల్ చుట్టూ ఏర్పాటు చేస్తున్న ఫెన్సింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే స్కూల్లో క్రీడాకారులను ఆకట్టుకునేలా మొక్కలు నాటాలని, అదేవిధంగా ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. స్విమ్మింగ్ పూల్ దగ్గర మొక్కలు నాటించాలని సూచించారు. కరీంనగర్ జిల్లాలో స్పోర్ట్స్ స్కూలు క్రీడాకారులకు తలమానికంగా నిలుస్తుందని, అందుకు తగ్గట్లు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోనే కరీంనగర్ స్పోర్ట్స్ స్కూలు మాడల్ గా అత్యుత్తమంగా తీర్చిదిద్దాల్సి న బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇందుకోసం ఎల్లవేళలా సహకారం అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తారని, ఇందుకు వారిని ఆ రంగంలో ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉందని తెలిపారు. అందుకు అనుగుణంగా స్పోర్ట్స్ స్కూల్ ను తీర్చిదిద్దుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, పిఆర్ డి ఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో బహుజనులకు ఒరుగబెట్టిందేమి లేదు

**- చిత్తశుద్ధి ఉంటే బీసీ, ఎస్సీ ఎస్టీ లకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని డిమాండ్.**

**- మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్**



జనత న్యూస్, చిగురుమామిడి:బీఆర్ఎస్ పార్టీ గత 10 ఏళ్లు అధికారంలో ఉండి బడుగు బలహీన వర్గాలకు ఏం ఒరగబెట్టిందని రజితోత్సవ సభ జరుపుతుందో ప్రజలకు చెప్పాలని కేసిఆర్ ను కేటీఆర్ ను మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ డిమాండ్ చేశారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేయబడిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ 6వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 8 లక్షల కోట్లు అప్పుల పాలు చేసి, బూటకపు మాటలతో అర చేతిలో వైకుంఠం చూపరన్నారు.వందల మంది దళిత బహుజనులు అసువులు బాసి ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. శ్రీకాంతా చారీ మొదలుకొని పోలీస్ కిష్టయ్య వరకు ఆత్మార్పణ చేశారని, కొండా లక్ష్మణ్ బాపూజీ, ఆచార్య జయ శంకర్, ఆలే నరేంద్ర లాంటి ఎందరో బహుజన నాయకులు పోరాటానికి ఊతమిచ్చారు. ప్రత్యేక రాష్ట్రం కోసం సబ్బండా కులాలు, సకల జనులు ఆత్మ గౌరవం కోసం పోరాడారన్నారు. దళిత బహుజనుల పోరాటంతో సాధించిన తెలంగాణాలో కేసీఆర్ కుటుంబం మాత్రం అధికారం అనుభవించిందని, వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నదని అన్నారు. బీఆర్ఎస్ హాయములో బహుజనులు బాగుపడ్డదే లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితున్ని ముఖ్యమంత్రిని చేసి తను కాపాల కుక్కలా ఉంటానని మాట తప్పి, దళితులకు మూడెకరాల భూమి ఇచ్చినందుకు రజతోత్సవ సభలు జరుపుతున్నారా అని ఎద్దెవా చేశారు. కేజీ టూ పీజీ ఉచిత విద్యా, లక్ష ఉద్యోగాలని చెప్పి నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టినందుక ఈ రజితోత్సవ సభలంటూ దుయ్య బట్టారు. దళిత బంధు, బీసీ బంధు, రైతు బంధు, డబుల్ బెడ్ రూములు, కొత్త పెన్షన్లు, రేషన్ కార్డుల పంపిణి స్కీంలను పక్కకు పెట్టి కారణం రేసు ఫార్ములా, భూ ధందాలు, కాళేశ్వరం ప్రాజెక్ట్, లిక్కర్ స్కాంలతో అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుండి 23 శాతానికి తగ్గించిందని, కులగణనలో పాల్గొనకుండా బహుజన సమాజాన్ని అవమాన పరిచిందన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ కులాల వర్గీకర బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెడితే కేసీఆర్, కేటీఆర్ హాజరు కాకుండా ఆత్మ గౌరవం మీద దెబ్బ కొట్టారన్నారు. ఆత్మ గౌరవ భవనాలని బీసీ కులాలను విడదీసి కేవలం జెండాలు మోయడానికి జై కొట్టడానికి, ఓటు బ్యాంకు రాజకీయాలకు బీసీ సమాజాన్ని ఉపయోగించుకుందన్నారు. ప్రత్యేక తెలంగాణాలో కుటీర పరిశ్రమలు నెలకొల్పి కుల వృత్తులు ఆవిష్కరించబడుతాయని నమ్మిన కులాలకు గోర్లు బర్లు చేపల పేరు జెప్పి వారి జీవనోపాధిని కొల్లగొట్టిందన్నారు. గత 24 సంవత్సరాల నుండి పార్టీ అధ్యక్షుడు వర్కింగ్ ప్రెసిడెంట్ ముఖ్యమంత్రి మంత్రి పదవులు తమ కుటింబీకులే అనుభవిస్తూ బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని, ప్రజా ప్రాతినిధ్యాన్ని పక్కకు పెడిదే గత ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని పక్కకు పెట్టారన్నారు. ఇప్పటికైనా సోయి తెచ్చుకొని బహుజన సమాజ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే రజతోత్సవ సభలో పార్టీ అధ్యక్ష పదవి బీసీ డిక్లరేషన్ ను అమలు చేస్తామని ప్రతిపాదించాలని ఆయన డిమాండ్ చేశారు. అలా కాని పక్షములో చైతన్య పూరితమైన బహుజన సమాజం రాబోయే కాలములో ఆ ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీని బంగాళఖాతములో కలపడం ఖాయమన్నారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రామోజీ రాజుకుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, పెసరి శ్రీనివాస్, చీకుట్ల సదానందం, గంగుల లింగం కుమార్ యాదవ్, పచ్చిమట్ల లింగమూర్తి గౌడ్, పోతర్ల శివాంజనేయులు, కక్కెర్ల సంపత్ కుమార్ గౌడ్, చౌదరి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్లో ఉగ్ర మూకల దాడిని నిరసిస్తూ చేపట్టిన సుల్తానాబాద్ బంద్ సంపూర్ణం...

### మతం పేరుతో మారణ హెూమం సృష్టించాలనుకోవడం మూరత్వం..

### ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్...






కరీంనగర్, జనతా న్యూస్: జమ్మూ కాశ్మీర్ పహాల్గాం లో ఉగ్రమూకల దాడిని నిరసిస్తూ హిందూ ఐక్యవేదిక పిలుపుమేరకు చేపట్టిన సుల్తానాబాద్ బంద్ సంపూర్ణంగా జరిగింది. వ్యాపారస్తులు , అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా సుల్తానాబాద్ బంద్ కు సహకరించి విజయవంతం చేశారు. బంద్ ప్రోగ్రాంలో పాల్గొన్న ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అన్నదమ్ముళ్ల కలిసిమెలిసి బతుకుతున్న భారతదేశంలో మతం పేరుతో ఉగ్ర మూకలు మారణ హెూమం సృష్టించాలనుకోవడం మూర□త్వం అన్నారు. పర్యాటకులను, సామాన్య ప్రజలను చుట్టూ ముట్టి ఆటవికంగా హత్య చేసి గెలిచామ నుకోవడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఉగ్ర మూకల దాడిలో ఆగిన ఊపిరి ప్రతి భారతీయుల్లోనూ ఉద్రేకాన్ని రగిలించిందన్నారు. ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్లో మతం ముసుగులో దాడి చేసిన మతోన్మాద ఉగ్రవాదుల చర్యలను, దాడిని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయని చెప్పారు . ఉగ్ర మూకల దాడి ఇదొక క్రూరమైన , హేయమైన , అమానవీయమైన చర్య అని పేర్కొన్నారు. మతం పేరుతో దాడులకు తెగ బడిన ఉగ్రమూకల చెడ్డ ఉద్దేశాలు ఎప్పటికీ విజయవంతం కాలేవన్నారు. ఉగ్రమూకల రియాక్షన్ కు భారత ప్రభుత్వం సరైన సమాధానం చెప్పే పనిలో ఉందనీ, ఉగ్రవాదులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఉగ్రవాదులు ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయలేరని , భారతదేశం ఎవరికి తలవంచదని, ధైర్యంగా నిలుస్తుందన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఉగ్రదాడులను ఖండించాలని, దేశం కోసం ఏకతాటిపై ఉండాలని, జరగబోయే ఎలాంటి పరిణామాల కైనా , కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు.

కరీంనగర్ బ్యాటరీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామలోని పర్యాటకులపై పాకిస్తాన్ తీవ్రవాదులు దాడుల వలన చనిపోయిన పర్యాటకులకు కొవ్వొత్తులతో కరీంనగర్ లోని కమాన్ సర్కిల్ దగ్గర నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అధ్యక్షులు పెద్ది విజయ్ భాస్కర్, ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు కంకణాల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్, కార్యదర్శి అప్రోచ్ కాజా పాషా, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## ప్రాపర్టీ అఫెండర్ అరెస్ట్

### వరుస దొంగతనాలకు పాల్పడిన నిందితుడు చివరకు కరీంనగర్ టూ టౌన్ పోలీసులకు చిక్కాడు. - కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం.




కరీంనగర్, జనతా న్యూస్: వరుస దొంగతనాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ప్రాపర్టీ అఫెండర్‌ను కరీంనగర్ టూ టౌన్ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. నిందితుడు వరంగల్ జిల్లా నర్సంపేట మండలం అశోక్ నగర్ కి చెందిన సూర రవి, వయస్సు 35 సంవత్సరాలు, వడ్డెర కులానికి చెందినవాడు. అతడు గతంలో కూడా అనేక దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. పోలీసుల కథనం ప్రకారం, నిందితుడు రవి చిన్నతనంలోనే తండ్రిని కోల్పోవడంతో తల్లితో కలిసి కరీంనగర్‌లో నివాసం ఉండేవాడు. చదువు మధ్యలోనే ఆపేసి, తన కులవృత్తి అయిన మట్టి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. అయితే, దురలవాట్లకు బానిస కావడంతో దొంగతనాలకు పాల్పడటం మొదలుపెట్టాడు. గతంలో కరీంనగర్ పట్టణంలో పలు దొంగతనాలు చేయగా, టూ టౌన్ పోలీసులు అతడిని అరెస్టు చేసి జైలుకు పంపించారు. జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా అతడి ప్రవర్తనలో మార్పు రాలేదు. భార్య అతడి ప్రవర్తనతో విసిగిపోయి పిల్లలతో సహా పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ నెల 13వ తేదీన రాత్రి సప్తగిరి కాలనీలో ఒక ఇంటిలో చొరబడి నగదు, బంగారు ఆభరణాలు దొంగిలించాడు. అనంతరం వాటిని విజయవాడలో అమ్మేసి జల్సాలు చేశాడు. డబ్బులు అయిపోవడంతో కరీంనగర్‌లోని తన బావ ఇంట్లో దాచిన బంగారాన్ని అమ్మేందుకు మళ్లీ కరీంనగర్ వచ్చాడు. శుక్రవారం పద్మనగర్ చౌరస్తా వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు అతడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి రెండు బంగారు బిస్కెట్లు, కత్తిరించిన బంగారు కడ్డీలు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం బరువు సుమారు 105 గ్రాములు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితుడిని విచారించగా నేరం అంగీకరించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిపై గతంలో కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల వివరాలు. నిందితుడిని పట్టుకొనుటలో కృషి చేసిన ఎస్సై ఏ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ సురేంద్రపాల్ సింగ్ , పోలీస్ కానిస్టేబుళ్లు జి రవీందర్ సాయి దీప్ , అవినాష్ , మల్లయ్య , సాయికిరణ్ లను పోలీసు కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు.



# మ్యాచ్ వర్షార్పణం..

## చెరొక పాయింట్ సమర్పయామి!

ఐపీఎల్ 2025లో వర్షం కారణంగా కేకేఆర్- పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ ఫలితం రాకుండానే ముగిసింది. కోల్‌కతా వేదికగా ఈ మ్యాచ్ ప్రారంభమై తొలి ఇన్నింగ్స్ పూర్తయ్యాక.. వర్షం వచ్చింది. 202 రన్స్ ఛేజింగ్‌తో బరిలోకి దిగిన కేకేఆర్..1 ఓవర్ ముగిసే సరికి 7/0 వద్ద ఉండగా.. ఎడతెరిపిలేని వర్షం కురిసింది. దీంతో మ్యాచ్ రద్దు అయింది. ఫలితంగా ఇరు జట్లకూ చెరో పాయింట్ కేటాయించారు.ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా ఫలితం రాకుండానే ముగిసింది. పంజాబ్ కింగ్స్ బ్యాటింగ్ పూర్తయి.. కేకేఆర్ బ్యాటింగ్ ఒక ఓవర్ పూర్తయ్యాక వర్షం ప్రారంభమైంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరిగింది. అయితే వర్షం తగ్గితే మ్యాచ్ రీస్టార్ట్ చేద్దామని.. అంపైర్లు గ్రౌండ్ సిబ్బంది తీవ్రంగా ప్రయత్నించారు. ఓ దశలో వర్షం తగ్గినట్లే కనిపించింది. దీంతో ఓవర్లలో కోత పడినా.. మ్యాచ్ మాత్రం జరుగుతుందని అంతా భావించారు. కానీ కాసేపటికే వరుణుడు మళ్లీ జోరందుకున్నాడు. ఈసారి మరింత ఎక్కువగా వర్షం కురవడంతో స్టేడియం చిత్తడిగా మారింది. దీంతో మ్యాచ్ నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో కటాఫ్ సమయానికంటే ముందే మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించాల్సి వచ్చింది. రెండు జట్లకూ చెరో పాయింట్ చొప్పున కేటాయించారు. అంతక ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పంజాబ్ కింగ్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 201 రన్స్ స్కోరు చేసింది. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్యా (35 బంతుల్లో 69 రన్స్), ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (49 బంతుల్లో 83 రన్స్) సత్తాచాటారు. శ్రేయస్ అయ్యర్ (16 బంతుల్లో 25 రన్స్ నాటౌట్), జోష్ ఇంగ్లిస్ (6 బంతుల్లో 11 రన్స్) ఫర్వాలేదనిపించారు. కోల్‌కతా నైట్ రైడర్స్ బౌలర్లలో వైభవ్ అరోరా 2 వికెట్లు, వరుణ్ చక్రవర్తి 1, ఆండ్రీ రసెల్ 1 వికెట్ తీశారు. ఆ తర్వాత 202 పరుగుల లక్ష్యంతో కేకేఆర్ బ్యాటింగ్ ప్రారంభించింది. ఒక ఓవర్ పూర్తయి.. కేకేఆర్ స్కోరు 7/0 వద్ద ఉండగా వర్షం మొదలైంది. ఆ తర్వాత మళ్లీ మ్యాచ్ జరగలేదు. ఈ ఫలితంతో రెండు జట్లకూ చెరో పాయింట్ దక్కింది. దీంతో పంజాబ్ కింగ్స్.. పాయింట్స్ టేబుల్‌లో తన స్థానాన్ని మెరుగుపర్చుకుంది. ముంబై ఇండియన్స్‌ను వెనక్కి నెట్టి ఆ జట్టు టాప్-4లోకి అడుగుపెట్టింది.

## వరుస ఓటములులతో సీఎస్కే ఓనర్ అత్యవసర సమావేశం!




ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్కే) పరాజయాల పరంపర కొనసాగుతోంది. ఇప్పటి వరకు 9 మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్ సూపర్ కింగ్స్ ఏడింటిలో ఓటమిపాలైంది. ఎన్నడూ లేని విధంగా సొంతగడ్డపై వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓడింది. ఈ వరుస పరాజయాలపై సీఎస్కే ఓనర్ తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. టీమ్‌మేనేజ్‌మెంట్‌తో ఆయన అత్యవసర సమావేశం నిర్వహించేందుకు సిద్ధమయ్యారని ఆ జట్టు మాజీ క్రికెటర్ సురేశ్ రైనా తెలిపాడు. భారీ అంచనాలతో ఐపీఎల్ 2025 సీజన్ బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్.. తీవ్రంగా నిరాశపరిచింది. ఈ సీజన్ ప్రారంభానికి ముందు పేపర్‌పై చాలా బలంగా కనిపించిన సీఎస్కే ఆరో టైటిల్ గెలిచేలా కనిపించింది. అశ్విన్ తిరిగి రావడంతో పాటు కీలక ఆటగాళ్లను కొనుగోలు చేయడంతో సీఎస్కేకు తిరుగులేదని అంతా అనుకున్నారు. అందుకు తగ్గట్లుగానే తొలి మ్యాచ్‌లో పటిష్ట ముంబై ఇండియన్స్‌ను మట్టికరిపించింది. సీఎస్కే సునాయసంగా ప్లే ఆఫ్స్ చేరుతుందని భావించారు. కానీ ఆ అంచనాలను తలకిందులు చేస్తూ సీఎస్కే దారుణ ప్రదర్శన కనబర్చింది. పేలవ బ్యాటింగ్, బౌలింగ్, చెత్త ఫీల్డింగ్‌తో వరుస పరాజయాలను ఎదుర్కొంది. గాయం కారణంగా కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ జట్టుకు దూరం కాగా.. ధోనీ తిరిగి సారథ్య బాధ్యతలు చేపట్టాడు. ధోనీ సారథ్యంలోనైనా సీఎస్కే గెలుస్తుందని అంతా భావించారు. కానీ ఆ జట్టు ఫలితాల్లో ఎలాంటి మార్పులు జరగలేదు. ఎన్నడూ లేని విధంగా తుది జట్టులో పదే పదే మార్పులు చేసినా ఫలితం దక్కలేదు. బ్యాటింగ్ విభాగం వైఫల్యం సీఎస్కే విజయవకాశాలను దెబ్బతీసింది. జడేజా, సామ్ కరణ్‌లను అప్‌దీ ఆర్డర్ ఆడించినా ప్రయోజనం చేకూరలేదు.ధోనీ వచ్చే ఏడాది ఆడుతాడా? అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. ధోనీ తర్వాత అతని స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడు ఎవరనేది కూడా మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. సీఎస్కే ఇంకా 5 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్లే ఆఫ్స్ చేరడం కష్టం. ఈ క్రమంలోనే చెన్నై పరాజయాలకు గల కారణాలపై మేనేజ్‌మెంట్ ఫోకస్ పెట్టిందని సురేశ్ రైనా తెలిపాడు.ఈ పరాజయాలకు ధోనీని నిందించలేమని, అతను పరుగులు చేయకపోయినా.. కీపర్‌గా సత్తా చాటాడని చెప్పాడు. కెప్టెన్‌గానూ ఆకట్టుకుంటున్నాడని తెలిపాడు. వేలంలోనే సీఎస్కే సరైన ఆటగాళ్లను కొనుగోలు చేయలేదని అభిప్రాయపడ్డాడు. జట్టులోకి వచ్చిన ఆటగాళ్లు బాధ్యతాయుతంగా ఆడలేదన్నాడు. సీఎస్కే మేనేజ్‌మెంట్ సమావేశంలో ఈ అంశాలన్నీ చర్చకు వస్తాయని రైనా స్పష్టం చేశాడు.

## ఎలైట్ లిస్ట్‌లో రోహిత్, విరాట్ సరసన ధోనీ

చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ బ్యాటర్ మహేంద్రసింగ్ ధోనీ మరో అరుదైన ఘతన సాధించాడు. ఇప్పటికే కెరీర్?లో అనేక రికార్డులు సృష్టించి ధోనీ తాజాగా మరో మైలురాయి అందుకున్నాడు. శుక్రవారం చెపాక్ వేదికగా సన్?రైజర్స్? హైదరాబాద్?తో జరుగుతున్న మ్యాచ్?లో బరిలోకి దిగిన మహీ ఎలైట్ లిస్ట్?లో తన పేరు లిఖించుకున్నాడు. ధోనీ తన కెరీర్?లో 400వ టీ20 మ్యాచ్ ఆడుతున్నాడు. సన్?రైజర్స్?తో పోరుతో ధోనీ టీ20ల్లో 400 మ్యాచ్?ల్లో బరిలో దిగిన ఘనత సాధించాడు. ఈ క్రమంలోనే పొట్టి ఫార్మాట్లో ఈ మైలురాయి అందుకున్న నాలుగో భారత బ్యాటర్?గా నిలిచాడు. ఈ లిస్ట్?లో టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ అత్యధికంగా 456 మ్యాచ్?లతో టాప్?లో కొనసాగుతున్నాడు. కాగా, 2006లో సౌతాఫ్రికా మ్యాచ్?తో టీ20ల్లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత ఏడాదే భారత్?కు టీ20 వరల్డ్?కప్ అందించిన భారత తొలి కెప్టెన్?గా రికార్డు సృష్టించాడు. అంతేకాకుండా ఐపీఎల్?లో చెన్నైకు కెప్టెన్?గా వ్యవహరించిన ధోనీ ఐదుసార్లు (2010, 2011, 2018, 2021, 2023) ఛాంపియన్?గా నిలిపాడు. అంతర్జాతీయ టీ20ల్లో 98 మ్యాచ్?లు ఆడిన ధోనీ 1617 పరుగులు చేశారు. ఇక ఐపీఎల్? కెరీర్?లో 273 మ్యాచ్?లు పూర్తి చేసుకన్నాడు. ఇందులో 137.67 స్ట్రైక్ రేట్?తో 5383 పరుగులు చేశాడు. ఇందులో 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక మ్యాచ్ విషయానికొస్తే, సన్?రైజర్స్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. చెన్నై నిర్దేశించిన 155 పరుగుల టార్గెట్?ను ఎస్?ఆర్?హెచ్? 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇషాన్ కిషన్ (44), కమిందు మెండీస్ (32), అనికేత్ వర్మ (19), నితీశ్ కెడ్డి (19) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన చెన్నై 19.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌటైంది. హర్షల్ పటేల్ 4 వికెట్లతో సత్తా చాటాడు. కమిన్స్, ఉనాద్కత్?తు చెరో 2, షమీ, మెండీస్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

## అభిషేక్ ఫీల్డింగ్ లో అదరగొడుతున్నాడు



ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరబాద్ తరఫున ఆడుతోన్న అభిషేక్ శర్మ .. ఈ సారి చెప్పుకోదగ్గ ప్రద ర్శన ఇంకా చేయలేదు. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచుల్లో 26.67 సగటుతో, 180.45 స్ట్రైక్ రేటుతో 240 పరుగులు చేశాడు. అందులో ఓ సెంచరీ ఉంది. అయి తే సాధారణంగా అభిషేక్ శర్మ అనగానే టక్కున గుర్తొ చ్చేది.. విధ్వంసకర బ్యాటింగ్. కానీ ఈ సారి మాత్రం అతడు ఫీల్డింగ్ లో అదరగొడుతున్నాడు. తాజాగా చెన్నై చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన 43వ మ్యాచులో ఈ ఆల్ రౌండర్.. తన మాస్టర్ క్లాస్ ఫీల్డింగ్ ప్రదర్శనతో మ్యాచ్ గమనాన్నే మార్చేశాడు. ఏకంగా నాలుగు కీలక క్యాచులు పట్టుకుని, సీఎస్కేను 19.5 ఓవర్లలోనే 154 పరుగులకు కట్టడి చేయడంలో కీలకం గా వ్యవహరించాడు. అతడి ప్రదర్శన కేవలం సీఎస్కేను కట్టడి చేయడమే కాదు.. తప్పక గెలవాల్సిన మ్యాచును పూర్తిగా ఎస్ఆర్‌హెచ్ కంట్రోల్ లోకి తీసుకొచ్చాడు.ఈ మ్యాచులో షేక్ రషీద్, శివమ్ దూబె, దీపక్ హుడా, ధోనీ క్యాచులను పట్టుకు న్నాడు అభిషేక్ శర్మ. స్లిప్, లాంగ్ ఆన్, పాయింట్, లాంగ్ ఆఫ్ పొజిషన్స్ లో నిలబడి ఈ క్యాచులను అం దుకున్నాడు. తద్వారా ఐపీఎల్ లో సీఎస్కేపై అత్యధిక క్యాచులు అందుకున్న ఫీల్డర్ గా నిలిచాడు. మొత్తంగా ఈ ఐపీఎల్ సీజన్ లో 22 క్యాచులు పట్టుకోగా.. అందులో నాలుగు క్యాచులు సీఎస్కేతో తాజాగా జరిగిన ఈ మ్యాచులోనే అందుకోవడం విశేషం. ఐపీఎల్ లో అతడి మొత్తంగా క్యాచింగ్ ఎఫిషియన్సీ 71 శాతంఉం డగా, ఈ సీజన్ లో మాత్రమే 71.4 శాతం ఉండటం గమ నార్హం. అంతకుముందు ఏబీ డివిలియర్స్ (ఢిల్లీ క్యాపిటల్స్, జొహన్నెబర్గ్ 2009), ఆర్పీ సింగ్ (డీసీహెచ్, చెన్నై, 2010), ఏంజెలో మ్యాథ్యూస్ (పీడబ్ల్యూఐ, చెన్నై 2012), రోహిత్ శర్మ (ముంబై ఇండియన్స్, బెంగళూ రు, 2012).. సీఎస్కేపై తలో మూడు క్యాచులు పట్టుకు న్నారు.సన్ రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. అభిషేక్ శర్మ క్యాచులు గురించి మాట్లాడుతూ.. "అతడు తన క్యాచుల తో మమ్మల్ని ఉత్తమ స్థానంలో ఉంచాడు. నిజంగా చె ప్పాలంటే, అవి ఎంతో ఒత్తిడి క్యాచులు. అతడు ఎంతో జాగ్రత్తగా వాటిని ఒడిసిపట్టుకున్నాడు." అని అన్నాడు.

## శర్వానంద్‌తో మరోమారు అనుపమ


### సంపత్ నంది సినిమా కోసం కథ సిద్ధం



టాలీవుడ్ నటుడు శర్వానంద్ తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. సంపత్ నంది ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. మరపురాని అనుభూతిని కలిగించే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే మూవీ కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు శర్వానంద్. మే మొదటివారం నుంచి షూటింగ్ శరవేగంగా ప్రారంభం కాబోతుండగా.. ఈ సినిమా కోసం హైదరాబాద్ సమీపంలో 15 ఎకరాల్లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. ఇదిలావుంటే ఈ మూవీలో కథానాయికకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. గతంలో శర్వానంద్, అనుపమ కలిసి శతమానం భవతి అనే సినిమాలో నటించారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ జోడి మళ్లీ జత కడుతుండడంతో భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్.ఎస్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.

## మమిత బైజు బంపర్ ఆఫర్

మలయాళం హీరోయిన్.. అందాల ముద్దుగుమ్మ మమిత బైజు గురించి పరిచయం అక్కర్లేదు. 'ప్రేమలు' సినిమా ద్వారా ఓవర్ నైట్ లో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. చూసేందుకు చాలా చాలా సింపుల్ గానే ఉన్నా, నటన విషయంలో మాత్రం టూ టాలెంటెడ్ హీరోయిన్ గా ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ప్రజంట్ వరుస ఆఫర్లతో దూసుకుపోతున్న ఈ చిన్నదాని సంబంధించి, సోషల్ మీడియాలో ఇప్పుడు ఒక వార్త హాట్ టాపిక్ గా ట్రెండ్ అవుతుంది. మమిత బైజు సైలెంట్గా బడా పాన్‌ఇండియా స్టార్ హీరో సినిమాలో అవకాశం అందుకుందట.. ఇంతకి ఎంటా మూవీ అంటే.. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ ప్రాజెక్ట్ ఓకె అయిన విషయం తెలిసిందే. అయితే ఈ భారీ చిత్రంలో కీలక పాత్రలో నటించ బోతుందట మమిత. ఇదే న్యూస్ ఇప్పుడు బాగా ట్రెండ్ అవుతుంది. దీంతో ప్రశాంత్ నీల్ తారక్ ప్రాజెక్టులో మమితా బైజు నా..? ఇది నిజంగా వెరీ బిగ్ ఆఫర్ అంటున్నారు నందమూరి ఫ్యాన్స్. అంతే కాదు ఆమె ఎక్కడో నక్కతోక తొక్కినట్టే ఉంది అని మాట్లాడుకుంటున్నారు



## త్వరలోనే రాజాసాబ్ టీజర్ విడుదల

ప్రభాస్ నటిస్తున్న తాజా సినిమా రాజాసాబ్. షూటింగ్ స్టార్ట్ చేసి చాలాకాలం అవుతున్నా ఈ సినిమా ఇంకా అలానే సాగుతూ.. ఉంది. అదిరిపోయే పాటలు, ఫైట్స్, కామెడీ, డ్యాన్స్‌తో పాటు ముగ్గురు హీరోయిన్లతో రొమాన్స్ చేస్తున్నాడు డార్లింగ్. పైగా ఫస్ట్ హార్రర్ రొమాంటిక్ కామెడీ మూవీ రాజాసాబ్. ఇన్ని విశేషాలు ఉన్న ఈ సినిమా ఎందుకనో స్టార్ట్ అయిన దగ్గరునుండి రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే రివీల్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికి ఈ సినిమా షూటింగ్ పెండింగ్ దశలోనే ఉంది. కానీ దర్శకుడు మారుతి మాత్రం సమ్మర్‌లో అదిరిపోయే ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. రీసెంట్‌గా మే నెల మిడ్‌లో అప్డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు మారుతి. హై అలర్ట్ మే నెలలో హీట్ వేవ్స్ మరింత పెరగనున్నాయి అని ఒక టీజర్ ట్ చేశారు. దీంతో ఎలాంటి అప్డేట్ ఇవ్వబోతున్నాడా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు రెబల్ ఫ్యాన్స్. అయితే రాజాసాబ్ టీ–జర్ రిలీజ్‌కు మారుతీ ఎ÷–లాన్ చేస్తున్నట్టుగా సమాచారం. ప్రస్తుతం సాలిడ్ టీజర్ కట్ చేసే పనిలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ టీజర్‌కు సంబంధించిన గ్రాఫిక్స్ పనులు కూడా పూర్తయ్యాయని తెలుస్తోంది. ప్రస్తుతం విదేశాలలో ఉన్న ప్రభాస్ తిరిగి రాగానే తనతో డబ్బింగ్ పూర్తి చేసి టీజర్ విడుదల తేదీని రివీల్ చేస్తారని సమాచారం. అందాల భామలు నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది.



## హాట్ హాట్ గా ఆషికా

ఆషికా రంగనాథ్ కన్నడ సినిమాల్లో నటిస్తూ పాపులర్ అయ్యింది. ఆతర్వాత తెలుగు, తమిళ చిత్రాలలో కూడా కనిపిం చింది. ఆషికా ఫ్రీస్టైల్, బెల్లీ డ్యాన్స్, వెస్టన్ డ్యాన్స్లో శిక్షణ పొందింది. 2014లో క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీలో రన్నర్-అప్ గా నిలిచింది. 2023లో నందమూరి కల్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత నాగార్జునతో నా సామిరంగలో నటించి తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకుంది. ప్రస్తుతం తెలుగులో మెగాస్టార్ చిరంజీవి సరసన విశ్వంభర మూవీలో నటిస్తుంది.. ఈ మూవీ ప్రస్తుతం సెట్స్ మీద ఉంది. మేలో సినిమా రిలీజ్ అవుతుంది. సోషల్ మీడియాలో మోడ్రన్ లుక్ లో కనిపిస్తూ ఫ్యాన్ ఫాలోయింగ్ ను పెంచుకుంటుంది.. తాజాగా అదిరిపోయే స్టిల్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఆ ఫోటోలు ట్రెండ్ అవుతున్నాయి.. ఆ ఫోటోలను చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.. ఆ ఫోటోల పై ఓ లుక్ వేసుకోండి..

## బన్నీకి రౌడీబ్రాండ్ గిఫ్ట్‌లు

### థాంక్యూ మైడియర్ అంటూ అల్లు అర్జున్ రిప్లై



అల్లు అర్జున్, విజయ్ దేవరకొండల మధ్య మంచి బాండింగ్ ఉన్న సంగతి తెలిసిందే! ఫ్యాన్స్‌లో ఇద్దరికీ మంచి క్రేజ్ కూడా ఉంది. సమయం కుదిరిన ప్రతిసారీ ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకుంటూ ఉంటారు. తాజాగా అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ ఓ గిఫ్ట్ అందించారు. జయ్ దేవరకొండ రౌడీ బ్రాండ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్ డ్రెస్‌లను, పిల్లల కోసం కొన్ని బర్గర్‌లను పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను పంచుకున్న బన్నీ 'మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్' అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. ఇంతకుముందు కూడా అల్‌ల్లు అర్జున్‌కు విజయ్ గిఫ్ట్‌లు పంపిన విషయం తెలిసిందే. 'పుష్ప 2' రిలీజ్ సందర్భంగా 'పుష్ప' పేరుతో ఉన్న టీ– షర్ట్‌లను పంపారు. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. 'నా స్వీట్ బ్రదర్.. నీ ప్రేమకు కృతజ్ఞతలు' అని బన్నీ పేర్కొన్నారు. 'లవ్ యూ అన్నా.. మన సంప్రదాయాలు కొనసాగుతాయని విజయ్ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం బన్నీ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ సినిమా చేస్తున్నారు. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీని తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా ఉంది. విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com